




తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :120 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ బుధవారం 25 ఫిబ్రవరి 2026




2

## వాణిజ్య ఒప్పందంతో దేశ ప్రయోజనాలను
# తాకట్టు పెట్టారు

అమెరికా ఒత్తిడికి ప్రధాని మోదీ లొంగిపోయారన్న రాహుల్ గాంధీ

రైతులు, టెక్స్‌టైల్ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన

భోపాల్ సభతో దేశవ్యాప్త కిసాన్ సమ్మేళన్‌లకు కాంగ్రెస్ శ్రీకారం

## ఏపీ వ్యవసాయ వర్సిటీల ప్రొఫెసర్లకు హైకోర్టులో ఊరట..

కొందరికి పెంచి, మరికొందరికి పెంచకపోవడం వివక్షేనన్న ధర్మాసనం

తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ప్రొఫెసర్లను సర్వీసులో కొనసాగించాలని ఆదేశం

పదవీ విరమణ వయసు పెంపును తిరస్కరిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను సస్పెండ్ చేసిన కోర్టు

ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించి, విచారణ మూడు వారాలకు వాయిదా



2

## తిరుమల లడ్డూ నెయ్యి కల్తీకి
## *గత టీటీడీ పాలకమండలే*
# పూర్తి బాధ్యత వహించాలి



2

నెయ్యిలో పాలు లేవని, రసాయనాలతో తయారు చేశారని సిట్ నివేదిక తేల్చిందని వెల్లడి

తమకు నచ్చిన సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చేందుకు టెండర్ నిబంధనలు మార్చారని ఆరోపణ

హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు అందరూ ఏకతాటిపై ఖండించాలని పిలుపు

తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తాను ఎప్పుడూ నిందించలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆనాడు నియమితులైన టీటీడీ పాలకమండలిదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు. అసెంబ్లీలో ఈ అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, దోషులను వెనకేసుకు రాకుండా, చట్ట ప్రకారం విచారణకు సహకరించాలని సూచించారు. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు ఎన్డీఏ సమావేశంలో నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్డీడీబీ) నివేదికను ప్రస్తావించిన తర్వాతే తనకు పూర్తి వివరాలు తెలిశాయన్నారు.

**పాల చుక్క లేకుండా రసాయనాలతో నెయ్యి**

సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలోని అంశాలను పవన్ కల్యాణ్ సభలో వివరించారు. లడ్డూల కోసం వినియోగించిన 68 లక్షల కిలోల నెయ్యిలో పాల చుక్క కూడా లేదని, పామాయిల్, ప్రమాదకర రసాయనాలతో దాన్ని తయారు చేశారని సిట్ తేల్చి చెప్పిందన్నారు. ఈ కేసులో 36 మందిని నిందితులుగా చేర్చారని, ఇది శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ప్రణాళిక ప్రకారం జరిగిన కుట్రగా సిట్ అభివర్ణించిందని తెలిపారు. 2019-24 మధ్య కాలంలో విక్రయించిన 48 కోట్ల లడ్డూలలో సుమారు 20 కోట్ల లడ్డూలు ఈ నకిలీ నెయ్యితోనే తయారయ్యాయని టీటీడీ రికార్డులు చెబుతున్నాయని, తద్వారా 11 కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూలు కూడా ఈ కల్తీ నెయ్యితో చేసినవేనని ఆయన పేర్కొన్నారు.

## నీతి ఆయోగ్ సీఈఓగా నిధి ఛిబ్బర్‌కు అదనపు
# బాధ్యతలు

-ప్రస్తుత సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం పదవీకాలం పూర్తికావడంతో నియామకం

-ప్రస్తుతం నీతి ఆయోగ్ డీఎంఈఓ డైరెక్టర్ జనరల్‌గా ఛిబ్బర్

-నిధి ఛత్తీస్‌గఢ్ కేడర్‌కు చెందిన 1994 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి



2

## వైసీపీలో వైఎస్సార్ లేరు -షర్మిల

వైసీపీ చేసిన తప్పులను వైఎస్సార్ కు ఆపాదిస్తున్నారని షర్మిల మండిపాటు

ఏడు కొండలు వెంకన్నవే అని జీవో ఇచ్చింది వైఎస్సారే అని వ్యాఖ్య




2

## హైందవ ధర్మంపై పవన్ కల్యాణ్
# వ్యాఖ్యలకు పూర్తి మద్దతు

-కల్తీ నెయ్యి వ్యవహారంలో హెరిటేజ్‌పై ఆరోపణలను తీవ్రంగా ఖండించిన సీఎం చంద్రబాబు

-అసెంబ్లీలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాల వెల్లడి

-భారతీ సిమెంట్స్‌పై ప్రస్తావన తెచ్చి గత ప్రభుత్వంపై ఎదురుదాడి



2

అసెంబ్లీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై లఘు చర్చ జరిగింది. తమ కుటుంబ సంస్థ అయిన హెరిటేజ్ ఫుడ్స్‌పై వస్తున్న ఆరోపణలను ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. ఈ వ్యవహారంలో హెరిటేజ్‌ను అప్రతిష్ఠపాలు చేసేందుకు దురుద్దేశపూర్వకంగా కుట్ర జరుగుతోందని ఆరోపిస్తూ, సభలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాలను వివరించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "హెరిటేజ్ సంస్థ మా కుటుంబ వ్యాపారం. ప్రభుత్వ సహకారం లేకుండా నీతి, నిజాయతీతో నిలబడింది. ఇప్పటివరకు హెరిటేజ్ నుంచి ఒక్క కేజీ నెయ్యిని కూడా ప్రభుత్వ శాఖలు కొనుగోలు చేయలేదు. అయినా వారి పత్రికలో మా సంస్థపై వ్యతిరేక కథనాలు రాశారు. రోజూ 20 లక్షల లీటర్ల పాలు సేకరిస్తూ నిజాయతీగా వ్యాపారం చేస్తున్నాం" అని స్పష్టం చేశారు. నెయ్యి వ్యవహారాన్ని హెరిటేజ్ డెయిరీకి ముడిపెట్టే ప్రయత్నాన్ని ఆయన తప్పుబట్టారు.వివాదానికి కేంద్రంగా ఉన్న పూణేలోని ఇందాపూర్ డెయిరీ గురించి సీఎం వివరణ ఇచ్చారు. "ఇందాపూర్ డెయిరీ అనేది ఒక ప్రసిద్ధ కో-మాన్యుఫ్యాక్చరింగ్ సంస్థ. అది కేవలం హెరిటేజ్‌కు మాత్రమే కాకుండా మదర్ డెయిరీ, బ్రిటానియా, పతంజలి, డిమార్ట్, రిలయన్స్, దొడ్ల, అముల్ వంటి అనేక పెద్ద కంపెనీలకు ఉత్పత్తులను తయారు చేసి సరఫరా చేస్తోంది. అలాంటి సంస్థపై ఆరోపణలు చేస్తూ, దానికి హెరిటేజ్‌ను ముడిపెట్టడం దురదృష్టకరం" అని చంద్రబాబు తెలిపారు.

## కేరళ పేరును 'కేరళం'గా మార్చేందుకు
# కేంద్రం ఆమోదం

కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

మలయాళ ఉచ్చారణకు అనుగుణంగా పేరు మార్పు ప్రతిపాదన

రాజ్యాంగ సవరణ ద్వారా అధికారికంగా మారనున్న పేరు



2

కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ మేరకు కేరళ రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం సమావేశమైన కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో కేరళ ప్రజల చిరకాల డిమాండ్ నెరవేరనుంది.

# ఏపీ వ్యవసాయ వర్సిటీల ప్రొఫెసర్లకు హైకోర్టులో ఊరట..

ఏపీలోని నాలుగు వ్యవసాయ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. తమ పదవీ విరమణ వయసును 62 నుంచి 65 ఏళ్లకు పెంచకపోవడాన్ని సవాల్ చేస్తూ వారు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టింది. ఉన్నత విద్యాశాఖ పరిధిలోని ప్రొఫెసర్లకు పదవీ విరమణ వయసు పెంచి, వ్యవసాయ శాఖ పరిధిలోని వారికి పెంచకపోవడం వివక్ష చూపడమేనని, ఇది రాజ్యాంగంలోని అధికరణ 14కు విరుద్ధమని జస్టిస్ బట్టు దేవానంద్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.ఈ సందర్భంగా ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ, డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన, శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ, ఏపీ ఫిషరీస్ యూనివర్శిటీల పరిధిలో పదవీ విరమణ చేయనున్న పిటిషనర్లను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సర్వీసులోనే కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అలాగే ఈ యూనివర్సిటీలలో పదవీ విరమణ వయసు పెంచడానికి వీల్లేదంటూ ఫిబ్రవరి 15న వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ జారీ చేసిన ఆదేశాలను కూడా హైకోర్టు సస్పెండ్ చేసింది. ప్రభుత్వం దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.గతంలో ఉన్నత విద్యాశాఖ పరిధిలోని వర్సిటీల్లో యూజీసీ స్కేల్స్ పొందుతున్న ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసును ప్రభుత్వం 62 నుంచి 65 ఏళ్లకు పెంచింది. అయితే, వ్యవసాయ శాఖ పరిధిలోని నాలుగు వర్సిటీలకు ఈ ప్రయోజనాన్ని వర్తింపజేయలేదు. దీంతో ప్రొఫెసర్లు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై గతంలో సింగిల్ జడ్జి విచారణ జరిపి, ఇది ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని పేర్కొన్నారు. అనంతరం పిటిషనర్లు డివిజన్ బెంచ్ ను ఆశ్రయించగా, తాజా విచారణ జరిగింది.విచారణకు హాజరైన వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్, కాంపిటెంట్ అథారిటీ నిర్ణయం మేరకే పదవీ విరమణ వయసు పెంపు ప్రతిపాదనలను తిరస్కరించినట్లు తెలిపారు. దీనిపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఈ ప్రభుత్వం ఎందుకు సమర్థిస్తోందని, తిరస్కరించడానికి గల కారణాలను స్పష్టంగా చెప్పలేదని ప్రశ్నించింది. ఉన్నత పదవుల్లో ఉన్నవారి ఆలోచనలు తెలుసుకోకుండా అధికారులు ఎలా నిర్ణయాలు తీసుకుంటారని ప్రభుత్వాన్ని నిలదీసింది.

# తిరుమల లడ్డూ నెయ్యి కల్తీకి గత టీటీడీ పాలకమండలే పూర్తి బాధ్యత వహించాలి

**టెండర్ నిబంధనల మార్పుతోనే కుట్ర**

గత ప్రభుత్వ హయాంలో తమకు నచ్చిన సంస్థలకు నెయ్యి సరఫరా కాంట్రాక్టులు కట్టబెట్టేందుకే ప్రణాళిక ప్రకారం టెండర్ నిబంధనలను నీరుగార్చారని పవన్ ఆరోపించారు. నెయ్యి సరఫరా చేసే సంస్థకు ఉండాల్సిన కనీస వార్షిక టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారని, రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలన్న నిబంధనను తొలగించారని, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి కుదించారని వివరించారు. ఈ మార్పుల తర్వాత కాంట్రాక్టు దక్కించుకున్న 'బోలే బాబా', 'వైష్ణవి డైరీస్' వంటి సంస్థలకు కనీస అర్హతలు కూడా లేవని సిట్ చార్జిషీట్‌లో పేర్కొన్నట్లు తెలిపారు.

**ఇది హిందూ ధర్మంపై దాడి**

ఈ వ్యవహారంపై తాను స్పందించకపోవడం పట్ల పశ్చాత్తాపంతోనే దీక్ష చేశానని పవన్ గుర్తుచేసుకున్నారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందూ ధర్మంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. "ఇదే ఘటన ఏ ఇతర మతానికి జరిగినా దేశం, ప్రపంచం గగ్గోలు పెట్టేవి. హిందువులు కులాల పేరుతో విడిపోయి ఉండటం వల్లే మన ధర్మంపై దాడులు జరుగుతున్నప్పుడు తీవ్రత ఉండటం లేదు. ఇతర మతాల వారి ఐక్యతను చూసి మనం నేర్చుకోవాలి," అని అన్నారు. తప్పు చేసిన వారిని వెనకేసుకొస్తున్న వారు తిరుమల వెళ్లి ఆ స్వామి కళ్లలోకి ఎలా చూడగలరని ప్రశ్నించారు. శ్రీకృష్ణదేవరాయులు తన ఆముక్త మాల్యదలో చెప్పిన పద్యాన్ని ఉటంకిస్తూ, దేవుడి సొమ్ముపై ఆశ ఉన్నవారికి ఆలయ అధికారం ఇవ్వరాదని, అలా ఇస్తే రాజ్యమే నాశనమవుతుందని ఆ పద్యం చెబుతోందని, గత ప్రభుత్వంలో సరిగ్గా అదే జరిగిందని పవన్ విమర్శించారు. ఈ పాపానికి పాల్పడిన దోషులు ఎవరైనా వారికి శిక్ష పడాల్సిందేనని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు పార్టీలకు అతీతంగా అందరూ ఏకకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

# కానుక బ్యూరో ఇంచార్జిగా స్టేట్ హెడ్ క్వార్టర్స్ లో అక్రిడేషన్ కార్డు అందుకున్న స్కందపురి జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పుటూరి మాధవరావు కి అభినందనలు




కందుకూరు, స్కందపురి జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, ఎందరో జర్నలిస్టులు గురువులా భావించే వ్యక్తి , ఐజేయు నేషనల్ మాజీ కౌన్సిల్ సభ్యులు, జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తున్న యోధుడు, నిజాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకువెళ్తున్న ఉప్పుటూరి మాధవరావు 2026 27 సంవత్సరాలకు కానుక దినపత్రిక బ్యూరో ఇన్చార్జిగా స్టేట్ హెడ్ క్వార్టర్స్ లో అక్రిడేషన్ కార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఉప్పుటూరి మాధవరావుకి స్కందపురి జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుర్రం ఆదినారాయణ, స్కంధపురి జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు బోయళ్ల మురళి,సుదర్శి నాగేశ్వరరావు, బీమన ప్రసాద్, కంచర్ల మల్లికార్జున, రమణయ్య, కంచర్ల మాల్యాద్రి, దాసరి శివ, బి మనోహర్, శ్రీనివాసులు, కే వెంకటేశ్వర్లు, బి వంశీ తదితరులు ఉప్పుటూరి మాధవరావుకు అభినందనలు తెలిపారు.

# ముందస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజాబాబు



మార్కాపురం,
ఈ నెల 25వ తేదీన దోర్నాల మండలం, గంటావానిపల్లి వద్ద వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయనున్న నేపథ్యంలో చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ముఖ్యమంత్రి కార్యక్రమాల కో ఆర్డినేటర్ శ్రీ పెందుర్తి వెంకటేష్, కనిగిరి, గిద్దలూరు శాసన సభ్యులు డా ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు.జిల్లా కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశి, యర్రగొండపాలెం నియోజక వర్గ టిడిపి ఇంఛార్జి ఎరిక్షన్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో వైఎస్సార్ లేరు

ఏపీ అసెంబ్లీలో తిరుమల లడ్డూ కల్తీపై జరుగుతున్న చర్చ ఇప్పుడు వైఎస్ కుటుంబాన్ని రచ్చకీడ్చమే కాకుండా, రాజకీయంగా కొత్త మలుపులు తిరుగుతోంది. వైసీపీ చేసిన తప్పులను తన తండ్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఆపాదించడంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లు' కూటమి ప్రభుత్వ తీరు ఉందని ఎద్దేవా చేస్తూ, అసెంబ్లీ రికార్డుల నుంచి వైఎస్సార్‌పై చేసిన వ్యాఖ్యలను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.
వైఎస్సార్ హయాంలో ఏడు కొండలను రెండు కొండలు చేయాలని చూశారన్న విమర్శలను షర్మిల గట్టిగా తిప్పికొట్టారు. "జరిగిందంతా తప్పుడు ప్రచారమే. నాడు ప్రతిపక్ష నేతగా చంద్రబాబే బురద చల్లారు. వాస్తవానికి ఏడు కొండలు వెంకన్నవేనని 2007లో శాశ్వత జీవో ఇచ్చి చరిత్ర సృష్టించింది వైఎస్సార్" అని ఆమె గుర్తు చేశారు. తిరుమల క్షేత్రంలో అన్యమత ప్రచారాన్ని అడ్డుకోవడానికి జీవో 746, 747లను తీసుకొచ్చి కఠిన నిబంధనలు అమలు చేసిన ఘనత తన తండ్రిదేనని, లడ్డూకు 2009లో అంతర్జాతీయంగా పేటెంట్ రైట్స్ సాధించింది కూడా ఆయనేనని స్పష్టం చేశారు. వైసీపీ పాలనను, వైఎస్సార్ సంక్షేమ పాలనను ఒకటిగా చూడవద్దని షర్మిల హితవు పలికారు. "వైసీపీ పాలన దోచుకుతినే పాలన అయితే, వైఎస్సార్ పాలన పేదల సంక్షేమ పాలన. వైసీపీలో అసలు వైఎస్సార్ లేనే లేడు" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజశేఖర్ రెడ్డి ముమ్మాటికీ కాంగ్రెస్ మనిషి అని, కడవరకు కాంగ్రెస్‌లోనే బతికిన ఆయనను వ్యక్తిగతంగా దూషించడం చంద్రబాబుకు భావ్యం కాదన్నారు. వేద పండితుల కోసం 'ఆయుష్మాన్ భవ', దళితుల కోసం 'దళిత గోవిందం' వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న మహానేతను దేవుడిగా కొలుస్తారని అన్నారు.

# విద్యతో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే నారాయణ లక్ష్యం

కందుకూరు,
నారాయణ విద్యా సంస్థలో చదివే ప్రతి ఒక్కరికి ఉన్నత విద్యతో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే నారాయణ లక్ష్యం అని క్లస్టర్ ప్రిన్సిపల్ విజయలక్ష్మీ అన్నారు. మంగళవారం పట్టణంలోని నారాయణ స్కూల్ లో ప్రిన్సిపల్ అనీస్ భాను ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడికల్ క్యాంప్ జరిగింది. ఈ క్యాంప్ లో ముఖ్య అతిథిలుగా ఎల్.వి ప్రసాద్ వైద్యశాల కంటి నిపుణులు డాక్టర్ సల్మాన్ ఖాన్, కృష్ణ సాయి హాస్పిటల్ నుండి దంత నిపుణులు డాక్టర్ మనోజ్, సురక్ష వైద్యశాల నుండి గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్తి లు పాల్గొని విద్యార్థి, విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం ఉంటేనే చదువుపై దృష్టి సారించగలరని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నపిల్లలకు సైతం కంటి సమస్యలు వస్తున్నాయని వాటిని ముందుగా గుర్తించి సరైన చికిత్స తీసుకోవడం వలన భవిష్యత్తులో కంటి సమస్యలు అధిగమిస్తారని ఆమె అన్నారు. ప్రస్తుతం మనం తినే ఆహారంలో మార్పులు ఉండటం వలన బాలికలకు సైతం ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తమ తల్లిదండ్రులకు సైతం చెప్పుకోలేని కొన్ని సమస్యలు వారు ఎదుర్కొంటున్న పరిస్థితిలో ఉన్నారని వాటిని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు బాలికలలో తలెత్తకుండా ముందు జాగ్రత్తగా బాలికల తల్లిదండ్రులు గమనించాలని ఆమె తెలిపారు. నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బాలికలకు సైతం గైనకాలజిస్ట్ ద్వారా పరీక్షలు నిర్వహించి ఎవరైనా అటువంటి సమస్యలు ఎదుర్కొంటుంటే వారి తల్లిదండ్రులను సంప్రదించి సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నం చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న పెద్దల మాటలను నిజం చేయాలంటే మన ఆహార అలవాట్లను కొంత మీద మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. ప్రిన్సిపల్ అనీస్ భాను మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల్లో చదువుకునే ప్రతి ఒక్కరికి మంచి విద్యను అందిస్తూ, ఆరోగ్యపరంగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా వారి బంగారు భవిష్యత్తు కి నారాయణ విద్యాసంస్థలు బాటలు వేస్తుందని ఆమె అన్నారు. క్రమశిక్షణతో పాటు, విద్య ఆరోగ్యం అందించటమే నారాయణ ప్రధాన లక్ష్యం అని ఆమె అన్నారు. అక్షరాసుల తల్లిదండ్రులను సైతం తీర్చిదిద్దే విధంగా విద్యార్థులను నారాయణ విద్యాసంస్థలు తయారు చేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ మస్తానయ్య, ప్రశాంత్, అకాడమిక్ డీన్ జానీ, వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీలక్ష్మి, తేజస్విని, ఏఎన్ఎం శైలజ, పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నీతి ఆయోగ్ సీఈఓగా నిధి ఛిబ్బర్‌కు అదనపు బాధ్యతలు

కేంద్ర ప్రభుత్వ విధాన రూపకల్పనలో కీలకమైన నీతి ఆయోగ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ)గా సీనియర్ ఐఏఎస్ అధికారిణి నిధి ఛిబ్బర్‌కు కేంద్ర ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుత సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం మూడేళ్ల పదవీకాలం మంగళవారంతో ముగియడంతో ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.ప్రస్తుతం నీతి ఆయోగ్ పరిధిలోని డెవలప్‌మెంట్ మానిటరింగ్ అండ్ ఎవాల్యుయేషన్ ఆఫీస్ (డీఎంఈఓ) డైరెక్టర్ జనరల్‌గా నిధి ఛిబ్బర్ పనిచేస్తున్నారు. ఈ హోదాలో కొనసాగుతూనే ఆమె సీఈఓగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఛత్తీస్‌గఢ్ కేడర్‌కు చెందిన 1994 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి అయిన ఆమె, గతంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) చైర్‌పర్సన్‌గా పనిచేసి కీలక సంస్కరణలు చేపట్టారు.పదవీ విరమణ చేసిన బీవీఆర్ సుబ్రహ్మణ్యం, 'వికసిత్ భారత్ ఏ2047' లక్ష్య సాధన కోసం రాష్ట్రస్థాయి పాలన, డిజిటల్ పరివర్తనపై దృష్టి సారించారు. 1987 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన ఆయన గతంలో ప్రధానమంత్రి కార్యాలయం, వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ, ప్రపంచ బ్యాంకులో పనిచేశారు. అలాగే, జమ్మూకశ్మీర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కూడా సేవలందించారు.ప్రణాళికా సంఘం స్థానంలో 2015 జనవరి 1న నీతి ఆయోగ్ ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఈ కీలక పాలసీ థింక్ ట్యాంక్ సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములను చేస్తూ దేశాభివృద్ధికి కృషి చేస్తుంది.

# వాణిజ్య ఒప్పందంతో దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం కోసం ప్రధాని మోదీ దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, అమెరికా ఒత్తిడికి పూర్తిగా లొంగిపోయారని ఆయన ఆరోపించారు. మంగళవారం భోపాల్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'మహా కిసాన్ సమ్మేళన్'లో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ ఒప్పందం ప్రకారం, రాబోయే ఐదేళ్లలో భారత్ అమెరికా నుంచి రూ.9 లక్షల కోట్ల విలువైన వస్తువులను కొనుగోలు చేయాల్సి ఉంటుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ పరిశ్రమలు, ముఖ్యంగా వ్యవసాయ, టెక్స్‌టైల్ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "టెక్స్‌టైల్ రంగాన్ని ఇప్పటికే నాశనం చేశారు. బంగ్లాదేశ్‌కు సున్నా శాతం సుంకాలు ఇచ్చిన అమెరికా, తమ నుంచి పత్తి కొనాలంటూ భారత్‌పై ఒత్తిడి తెస్తోంది" అని రాహుల్ విమర్శించారు."తన రాజకీయ భవిష్యత్తును, వ్యక్తిగత ఇమేజ్‌ను కాపాడుకోవడానికే నరేంద్ర మోదీజీ ఒత్తిడికి తలొగ్గారు" అని రాహుల్ ఆరోపించారు. ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రధానిని డిమాండ్ చేశారు. ఈ ఒప్పందానికి సంబంధించి ఈమెయిళ్లు, వీడియోలతో సహా కీలక ఆధారాలు తన వద్ద ఉన్నాయని, వాటిని ఇంకా బయటపెట్టలేదని ఆయన తెలిపారు.భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా తలపెట్టిన కిసాన్ సమ్మేళనాలకు ఈ సభతో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా పాల్గొన్నారు. ఈ ఒప్పందం వల్ల పత్తి, సోయాబీన్, మొక్కజొన్న వంటి పంటలకు ప్రమాదం వాటిల్లుతుందని, రైతుల జీవనోపాధి దెబ్బతింటుందని కాంగ్రెస్ నేతలు వాదిస్తున్నారు. మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో త్వరలో ఇలాంటి సభలు నిర్వహించనున్నారు

# కేరళ పేరును 'కేరళం'గా మార్చేందుకు కేంద్రం ఆమోదం

మలయాళ భాషలో కేరళ రాష్ట్రాన్ని 'కేరళం' అనే పిలుస్తారు. ఈ స్థానిక ఉచ్చారణకు అనుగుణంగా అధికారిక పేరును కూడా మార్చాలని కోరుతూ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలోని ప్రభుత్వం 2024 జూన్ 24న శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. ఈ ప్రతిపాదనకే ఇప్పుడు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. గతంలో 2023లోనూ ఇలాంటి తీర్మానం చేసిన విషయం తెలిసిందే.కేంద్ర మంత్రివర్గం ఆమోదం తర్వాత ఈ ప్రక్రియ మరో దశకు చేరుతుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం, రాష్ట్రపతి 'కేరళ (పేరు మార్పు) బిల్లు, 2026'ను రాష్ట్ర శాసనసభ అభిప్రాయం కోసం పంపుతారు. అక్కడి నుంచి ఆమోదం లభించాక, ఈ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందిన తర్వాత రాజ్యాంగ సవరణ ద్వారా పేరు మార్పు అధికారికంగా అమల్లోకి వస్తుంది.వచ్చే ఏప్రిల్-మే నెలల్లో కేరళ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ నిర్ణయం వెలువడటం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో ఒరిస్సాను 'ఒడిశా'గా, పాండిచ్చేరిని 'పుదుచ్చేరి'గా మార్చిన తరహాలోనే ఇప్పుడు కేరళ పేరు కూడా మారుతోంది.

# హైందవ ధర్మంపై పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు పూర్తి మద్దతు

గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "భారతీ సిమెంట్స్‌ను ప్రభుత్వ హౌసింగ్ పథకాలు, ఇతర ప్రాజెక్టులలో వినియోగించారు కదా?" అని ప్రశ్నించారు. నేరస్తులు ఏ విధంగా ఇతరులను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తారనడానికి ఇదే పెద్ద ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. రాజమండ్రిలో పాల కల్తీ ఘటనపై చర్చ జరగకుండా మండలిని అడ్డుకున్నారని గుర్తుచేశారు. "తప్పు చేసిన వాళ్లే ఇప్పుడు మమ్మల్ని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. గత పాలకులు చేసిన తప్పులను ముందు ఒప్పుకోవాలి" అని హితవు పలికారు.దేవాలయాల పవిత్రతను దెబ్బతీయవద్దని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. హైందవ ధర్మంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని చంద్రబాబు ప్రకటించారు. ఏ మతానికి చెందిన వారి మనోభావాలను దెబ్బతీసే అధికారం ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కల్తీ ఘటనలపై చర్చించి కఠిన చర్యలు తీసుకుంటుందని, హెరిటేజ్ వంటి సంస్థలు ఎప్పుడూ తప్పుడు పనులు చేయవని భరోసా ఇచ్చారు

# ఇంటికి స్మార్ట్ మీటర్లు అడ్డుకోండి -సిపిఎం డిమాండ్

విజేత జీలుగుమిల్లి
ఇంటింటికి విద్యుత్ శాఖ బిగించే ఆదాని స్మార్ట్ మిటర్ ని ప్రతి ఒక్కరు తిరస్కరించాలని సిపిఎం జీలుగుమిల్లి శాఖ కార్యదర్శి ఎన్ వి అప్పారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం సైతం మీటర్లు బిగించటాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు సోమవారం రాత్రి చిట్టుబోమ్మ కొండల రావు అధ్యక్షతన సీ పిఎం జీలుగుమిల్లి శాఖ సమావేశం జరిగింది. సమావేశం వివరాలను శాఖ కార్యదర్శి ఎన్ వి అప్పారావు ప్రకటన విడుదల చేశారు. సమావేశంలో కొండలరావు మాట్లాడుతూ గతంలో స్మార్ట్ మీటర్లు (అదాని) మీటర్లు పై రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఆందోళనతో కొంతకాలం స్తబ్దతగా ఉన్న విద్యుత్ శాఖ ప్రస్తుతం గుట్టు చప్పుడు కాకుండా బిగించేస్తున్నారు ఈ మీటర్లు బిగింపు వల్ల విద్యుత్ వినియోగదారులు రానున్న రోజుల్లో తీవ్ర ఇబ్బందులు పడతారు అన్నారు. మీటర్ బిగించే ముందు ఆ మీటర్ వల్ల జరిగే లాభనష్టాలు వినియోగదారుడు వివరించిన తర్వాతే వినియోగదా దిష్టిపూర్వంగా మాత్రమే బిగించాలన్నారు ఈ నిబంధనలు తుంగలో తొక్కి కొత్త మీటర్లు వచ్చే బిగించాలి అని చెబుతూ అమాయక ప్రజలను బిగించేస్తున్నారని విమర్శించారు ఈ మీటర్ల ఖరీదు 9వేల నుంచి 14 వేల రూపాయలు అదా నీ కంపెనీ వేస్తుందన్నారు వీటిని నెలవారి బిల్లులో 30 నెలల్లో వినియోగదారుల వద్ద వసూలు చేస్తారని తెలిపారు ఈ వస్తువులు కూడా తమకు తెలియకుండానే అదా నీకు చేరిపోతాయి అన్నారు అప్పారావు మాట్లాడుతూ అదాని మీటర్ బిగించిన తర్వాత ప్రతినెల కరెంట్ బిల్లు తీసే పద్ధతి ఉండదన్నారు ప్రస్తుతం సెల్ ఫోన్ లో రీచార్జ్ చేసుకున్నట్లు కరెంటు మీటర్ కి రీఛార్జ్ చేసుకుంటే కరెంటు ఉంటుందన్నారు రీచార్జి చేసుకోకపోతే కరెంటు ఉండదన్నారు. కరెంటు రేట్లు పెంచడం కూడా ప్రభుత్వ పాత్ర లేకుండానే ఎప్పుడు



పడితే అప్పుడు రేట్లు పెరిగిపోతాయని ఇట్లాంటి ప్రమాదకరమైన మిటరులను ప్రజలు వ్యతిరేకించాలని ప్రభుత్వం సైతం వెంటనే ఆఫ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో నేలటూరి నిర్మల సోయంకన్నమ్మ కోటపాటి రమేష్ వాసాబత్తుల రమణమూర్తి వారా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన్నపాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిసిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

విజేత పోలవరం
విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటు స్పోర్ట్స్ మీట్ కు సభాపతి అయ్యన్న పాత్రుడు చేతుల మీదుగా ఈ క్రీడా ఉత్సవం ప్రారంభం కానున్నదని శాప్ చైర్మన్ రవి నాయుడు అన్నారు. అలాగే 156 మంది శాసనసభ్యులు, శాసన మండల సభ్యులు, రాష్ట్ర మంత్రులు ఈ క్రీడలలో పాల్గొంటారని ఆయన తెలియజేశారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ , విధ్య శాఖ మంత్రి నారా లోకేష్ తదితరులు ఈ వేడుకలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిసి స్పీకర్ కు ధన్యవాదాలు తెలియజేసిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి. అనంతరం కొంత సేపు ఆయనతో ముచ్చటించటం జరిగిందని ఆమె తెలియజేశారు..

# ఎమ్మెల్యే బొలిశెట్టికి కృతజ్ఞతలు

## -భవన నిర్మాణ కార్మిక సంఘం

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ శాసనసభలో లేవనెత్తడంపై పశ్చిమ గోదావరి జిల్లా భవననిర్మాణ కార్మికసంఘం, ఎఐటియుసి, తాడేపల్లిగూడెం ఏరియా తాపీ, వడ్రంగి సెంటరింగ్ రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆమేరకు జిల్లా కమిటీ , ఏరియా కమిటీ నాయకులు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ఐదేళ్లుగా భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యం కావడం, గత ప్రభుత్వం బోర్డు నిధులను ఇతర పథకాలకు దారి మళ్లించడంతో వెల్ఫేర్ బోర్డులో దాదాపు 46 వేల క్లెయిములు పెండింగులో ఉండి పోయాయ నీ, పెండింగ్ క్లెయిముల పరిష్కారం కోసం ఐదేళ్లుగా తమ యూనియన్ గట్టిగా పోరాడుతూ వచ్చిందని యూనియన్ నాయకులు ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ గతం నుండీ తమ పోరాటానికి మద్దతు ఇవ్వడమే కాకుండా , సమస్య పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తూ వచ్చారని, రెండుసార్లు శాసనసభలో సైతం తమ సమస్యలను ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తెచ్చారని యూనియన్ నాయకులు గుర్తు చేశారు. ఎఐటియుసి అనుబంధ భవన నిర్మాణ కార్మికసంఘం దేశవ్యాప్తంగా నిరసనదినం పిలుపు ఇచ్చిందని, ఆమేరకు రాష్ట్రంలో దాదాపు 100 కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు జరిగాయని, అదే రోజు ఎమ్మెల్యే బొలిశెట్టి తమ సమస్యలను శాసనసభలో లేవనెత్తడంతో కార్మికవర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయని నాయకులు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికై నా స్పందించి బోర్డులో పెండింగులో ఉన్న 46 వేల క్లెయిముల కు 112 కోట్ల రూపాయలు విడుదల చేసేటట్లు, సొమ్ము లబ్ధిదారులకు చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రకటన విడుదల చేసినవారిలో పశ్చిమ గోదావరి జిల్లా భవన నిర్మాణ కార్మికసంఘం, ఎఐటియుసి కమిటీ గౌరవాధ్యక్షుడు డి.సోమసుందర్, జిల్లా అధ్యక్షుడు బొల్లాడ నాగరాజు, జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి మైలవరపు శ్రీరాంబాబు,



కోశాధికారి ఏడిద వాసు, తాడేపల్లిగూడెం ఏరియా యూనియన్ గౌరవాధ్యక్షులు అంకం భాస్కరరావు , యూనియన్ అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, కార్యదర్శి పంతం రామకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి కోడె సాయిబాలాజీ, కోశాధికారి మాదు శ్రీనివాస్ ఉన్నారు.

# వైయస్ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేద్దాం

## - జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్.



విజేత . బుట్టాయగూడెం.
ఏలూరు జిల్లా నాయి బ్రాహ్మణ విభాగం జిల్లా అధ్యక్షులు చిప్పాడా నరసింహారావు (వెంకన్న) కొయ్యలగూడెం మండలం అచ్చుతాపురం గ్రామంలోని ఏలూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిక్కాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు ఇరువురము కలిసి పనిచేద్దామని , తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఒక వర్గానికే కాకుండా అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించిన మహానేత జగన్ అని కొనియాడారు. కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా సంక్షేమాన్ని వదలని ధీరుడు అని, బడుగు బలహీన వర్గాలకు చట్టసభలలో ఉన్నత పదవులు ఇచ్చిన దళిత బంధువు అని వైయస్ జగన్ ను గుర్తు చేసుకున్నారు. ఇప్పటి నుంచే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామ కమిటీలను మరియు మండల కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తన స్వగృహంలో దుర్గాప్రసాద్ సాలువాతో నరసింహారావును ఘనంగా సన్మానించారు.

# చిన్న వయసులో పెద్ద మనసు



విజేత,ప్యాపిలి:
స్థానిక పట్టణంలోని సరస్వతి శిశు మందిరం పాఠశాలలో నిర్వహించిన సేవ్ పునర్విక కార్యక్రమంలో భాగంగా 4వ తరగతి విద్యార్థిని మెహతాజ్ సేవాభావాన్ని చాటింది. అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి పునర్వికకు సహాయం చేయాలనే ఉద్దేశంతో, తన కిడ్డీ బ్యాంక్‌లోని పొదుపు మొత్తంని విరాళంగా అందించింది.అదేవిధంగా పాఠశాల ప్రతి తరగతి నుంచి విరాళాలు సేకరించి సేవా అందజేశారు. చిన్న వయసులోనే పెద్ద మనసు చాటుకున్న విద్యార్థినిని పాఠశాల ప్రధానాచార్యులు కె. పార్వతి అభినందించారు.



# ప్రశాంతంగా ఇంటర్ ద్వితీయ పరీక్షలు

రామసముద్రం పిబ్రవరి 24 విజేత
అన్నమయ్య జిల్లా రామసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగు, హిందీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది, మొత్తం 177మందిలో 175 మంది హాజరై, ఇద్దరు గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ చిట్టిబాబు తెలిపారు. పరీక్షా నిర్వహణ సక్రమంగా జరిగిందని అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాలు వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలు చేసి ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# పెద్దకురప్పల్లె, ఆర్ నడింపల్లె స్వర్ణ గ్రామకార్యాలయాలను ఆకస్మిక తనికీ చేసిన ఎంపిడిఓ 1 అన్నపూర్ణ




రామసముద్రం పిబ్రవరి 24 విజేత
మండలంలోని పెద్దకురప్పల్లె, ఆర్ నడిం పల్లె స్వర్ణ గ్రామం మంగళవారం మండల మండల పరిషత్ అభివృద్ధి అధికారి అన్నపూర్ణ ఆకస్మిక తనిఖీ చేసారు. తనిఖీలో భాగంగా స్వర్ణ గ్రామ సిబ్బంది హాజరును పరిశీలించినారు. అలాగే ప్రభుత్వం ద్వారా నిర్వహించే వివిధ రకాల సర్వేల ప్రగతిని సిబ్బందితో సమీక్షించారు. ఆమె సిబ్బంది తో మాట్లాడు తూ గ్రామ పంచాయతీలలో 100% పన్నుల వసూళ్లు ఈనెల లోపల చేయాలని, ప్రతి ఇంటికి వెళ్లి పి 4 సర్వే, ఈ కే వై సి, ఇంటి పన్నులు, చెత్త సేకరణ పూర్తి చేయాలని పంచాయతీ అభివృద్ధి అధికారి సాకమ్మ కు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ఎంపిడిఓ 1అన్నపూర్ణ పంచాయతీ కార్యదర్శి సాకమ్మ, డిజిటల్ అసిస్టెంట్ రెడ్డి శేఖర్,మసూద్,స్వర్ణ, మాధురి, దుర్గా మాధవి శ్వేత స్వర్ణ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మురుగునీరు సమస్య పరిష్కారం కాదా?

**-అవస్థలు పడుతున్న ప్రయాణికులు -దుర్వాసన వెదజల్లుతున్న మురుగునీరు**

**-తాత్కాలిక పనులతో చేతులు దులుపుకుంటున్న అధికారులు**



విజేత దేవరపల్లి;
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి.కొవ్వూరు మూడు రోడ్ల సెంటర్ వద్ద డ్రైనేజీ మురుగునీరు పారే దారి లేక జాతీయ రహదారిపై చేరడంతో ప్రజలు. ప్రయాణికులు. దుకాణదారులు ఇబ్బందులు పడుతున్నారు అధికార యంత్రాంగం మాత్రం కంటి చూపు చర్యలు తప్ప శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నాలు చేయడం లేదు. మురుగునీరు వెళ్లేందుకు డ్రైనేజీలు సైతం ఆక్రమించుకోవడంతో ఆ నీరు రోడ్లపైకి చేరుతుంది దాని ద్వారా వచ్చే దుర్వాసనతో ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. నాలుగు రోజుల క్రితం డ్రైనేజీ మురుగునీరు తొలగించి అధికారులు చేతులు దులుపుకున్నారు మళ్ళీ అదే మురుగు నీరు రోడ్లపైకి చేరడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు శాశ్వత పరిష్కారం కోసం ఆక్రమణలకు గురైన డ్రైనేజీలను తొలగించి మురుగునీరు పారే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజానీకం కోరుతున్నారు.



# ఆంధ్ర జలాశయం నీరు విడుదల

**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచన**

అక్షర విజేత మెంటాడ:
ఆంధ్ర జలాశయం నుంచి మంగళవారం నీటిని విడుదల చేశారు. విజయనగరం మున్సిపాలిటీ తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చంపావతి నదిలో నెల్లిమర్లలో 3, రామతీర్థం లో 3, కుదిపిలో 3 వంతున ఉన్న మొత్తం 9 పంపు హౌసుల్లో నీటిమట్టం పెరిగేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఇక్కడి అధికారులు ఈ చర్యలు చేపట్టారు. వచ్చే మార్చి 3వరకు పదిహేను రోజుల పాటు ఆంధ్ర జలాశయం నీటిని ప్రతిరోజూ విడుదల చేయడం జరుగుతుందని ఆంధ్ర జలాశయం ఇరిగేషన్ అధికారులు పేర్కొన్నారు. చంపావతి నది తీర మండలాలు, గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ జెఈ కృపానంద్ తెలిపారు



# రెండు ఎకరాలలో మొదలైన నమ్మకం

## గ్రామానికే మార్గదర్శకం బూరుగుల బాషా ప్రకృతి వ్యవసాయ విజయగాథ..

విజేత,నంద్యాల జిల్లా:
ఆళ్ళగడ్డ మండలంలోని, ముత్యాలపాడు గ్రామానికి చెందిన ఒక యువ రైతు "ప్రకృతి వ్యవసాయంతో" ఒక పెద్ద మార్పుకు నాంది పలికాడు. ఆయనే బూర్గుల బాషా కేవలం 27 ఏళ్ల వయసులోనే వ్యవసాయం అంటే కష్టమనే భావనను చెరిపేసి, ప్రకృతితో కలిసి సాగు చేస్తే జీవితం ఎంత అందంగా మారుతుందో చూపించిన యువకుడు. డిగ్రీ పూర్తిచేసిన బాషా ప్రస్తుతం శెట్టివీడు యూనిట్‌లోని సూర్య వి.ఓ.కు ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ ఐ సిఆర్ పి గా సేవలందిస్తున్నారు. రెండు ఎకరాల ఎర్ర నేల భూమి, బోరు నీటి సదుపాయం, మూడు ఎద్దులు, పది మేకలతో కూడిన పశుసంపద,ఇవన్నీ ఆయన వ్యవసాయానికి బలంగా నిలిచాయి. కానీ ఈ ప్రయాణం ఎప్పుడూ సులభంగా సాగలేదు. 2015లో రసాయన వ్యవసాయంతో తన వ్యవసాయ జీవితం ప్రారంభించారు. ఖరీఫ్, రబీ సీజన్లలో మినుములు, జొన్నలు సాగు చేశారు. అయితే యూరియా, డిఏపీ, పురుగుమందులపై అధిక ఖర్చులు, నేల సారంలో క్రమంగా తగ్గుదల, నీటి వినియోగం పెరగడం, మార్కెట్లో తక్కువ ధరలు,ఇవన్నీ కలిపి వ్యవసాయాన్ని నష్టాల బాట పట్టించాయి.కష్టపడి పండించిన పంటలైనా ఆశించిన ఆదాయం ఇవ్వకపోవడంతో వ్యవసాయం పట్ల నిరాశ మొదలైంది. అలాంటి సమయంలో, 2018లో గుంటూరులో జరిగిన పద్మశ్రీ సుభాష్ పాలేకర్ ఐదు రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ బాషా జీవితాన్ని మలుపు తిప్పింది. "రసాయనాలు నేలకే కాదు, మన ఆరోగ్యానికీ శత్రువులు" అనే పాలేకర్ మాటలు ఆయన మనసులో బలంగా నాటుకుపోయాయి. ఆ క్షణమే ప్రకృతి వ్యవసాయాన్ని తన జీవిత మార్గంగా ఎంచుకోవాలని నిర్ణయించుకున్నారు. అహోబిలం వి.ఓ ఐసిఆర్‌పి టీ. పుల్లయ్య మార్గదర్శకత్వంలో, 2018 జూన్ 1న



బాషా రెండు ఎకరాల్లో ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ పిఎండిఎస్ విధానాన్ని ప్రారంభించారు. పన్నెండు రకాల విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసి రెండు ఎకరాల్లో వెదజల్లారు. 3540 రోజుల తరువాత రోటావేటర్‌తో కలియదున్ని నేలలో కలిపి నేలలోని సారాన్ని పెంచారు. అనంతరం అదే భూమిలో ఖరీఫ్‌లో మినుములు సాగు చేశారు. విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేసి, చివరి దుక్కిలో ఘన జీవామృతం చల్లారు. ద్రవ



జీవామృతాన్ని నాలుగు దఫాలుగా పిచికారీ చేశారు. పురుగుల నియంత్రణకు అగ్నాస్త్రం, వర్ష కషాయం వాడారు. ఈ ప్రకృతి పద్ధతుల ఫలితంగా పురుగుల సమస్య గణనీయంగా తగ్గింది, నేల జీవంతో నిండింది, పంట ఆరోగ్యంగా పెరిగింది. రెండు ఎకరాలకు 18 క్వింటాళ్ల దిగుబడి వచ్చి, క్వింటాల్‌కు ₹9,200 ధరతో మొత్తం ₹1,65,600 ఆదాయం లభించింది. పెట్టుబడులు తీసేయగా ₹1,33,600 నికర ఆదాయం రావడం ప్రకృతి వ్యవసాయంపై పూర్తి నమ్మకాన్ని కలిగించింది.
ఈ విజయం ఆయనను అక్కడితో ఆపలేదు. ప్రస్తుతం బాషా ఏ గ్రేడ్ మోడల్ మరియు ఎనీ టైం మనీని మోడల్‌లను అమలు చేస్తున్నారు. 2025 ఖరీఫ్‌లో ఏ గ్రేడ్ మోడల్‌ను రెండు ఎకరాల్లో చేపట్టి, నిమ్మ ప్రధాన పంటగా, చుట్టూ వివిధ పండ్లు, కూరగాయలు, అంతర పంటలతో జీవ వైవిధ్యాన్ని పెంచుతున్నారు. తక్కువ పెట్టుబడితోనే ఇప్పటివరకు మంచి ఆదాయం పొందుతూ, భూమి సారాన్ని మరింత బలపరుస్తున్నారు. అలాగే 20 సెంట్లలో అమలు చేస్తున్న మోడల్ బాషా జీవితంలో స్థిర ఆదాయానికి ఆధారంగా నిలిచింది. ప్రతివారం వచ్చే ఆదాయం కుటుంబ అవసరాలను తీర్చడమే కాకుండా, రసాయన రహిత కూరగాయలను ఇంటికే అందిస్తోంది. "డబ్బు కోసం మాత్రమే కాదు, ఆరోగ్యం కోసం కూడా ప్రకృతి వ్యవసాయం అవసరం" అనే భావన ఆయన జీవితంలో ప్రతిఫలిస్తోంది.
ప్రకృతి వ్యవసాయం వల్ల నేలలో వానపాములు పెరిగాయి, నీటి నిల్వ సామర్థ్యం మెరుగైంది, ఖర్చులు గణనీయంగా తగ్గాయి. మార్కెటింగ్ విషయంలో కూడా నేరుగా వినియోగదారులకే విక్రయించడం ద్వారా మంచి ఆదాయం పొందుతున్నారు. కృషిని నంద్యాల జిల్లా,ఏపీ సిఎన్ ఎఫ్ అధికారులు బాషా ని




ప్రశంసించారు. ఆయన ప్రభావంతో సోదరులు, పొరుగువారు కూడా ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేస్తున్నారు. ఒక యువ రైతుగా ఆయన చూపిస్తున్న దారి అనేక మందికి ప్రేరణగా మారుతోంది.
నేను నా కుటుంబానికి ఆరోగ్యకరమైన ఆహారం పండించగలుగుతున్నాను. ప్రతి రైతు కనీసం అర ఎకరంలో అయినా పి ఎం డి ఎస్ ప్రయత్నించాలని బాషా చెబుతున్నారు. నా విజయాన్ని చూసి చుట్టుపక్కల గ్రామాల్లో దాదాపు 3040 మంది రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మారారు. అంతేకాకుండా, నాగర్ భాష అనే మరో రైతు ఇటీవలే జీవ వనరుల ఉత్పత్తుల కేంద్రం బిఆర్ సి ను స్థాపించి, ముత్యాలపాడు గ్రామ పరిసర ప్రాంత రైతులకు జీవ ఎరువులు, కషాయాలు మరియు ప్రకృతి వ్యవసాయ ఇన్‌పుట్లను అందిస్తూ సేవలందిస్తున్నారు. ప్రకృతితో కలిసి సాగు చేస్తే జీవితం ఎంత అందంగా మారుతుందో, బాషాప్రయాణం మనకు నేర్పుతుంది. ఇది కేవలం ఒక రైతు కథ కాదు ఇది భూమిని, ఆరోగ్యాన్ని, భవిష్యత్తును కాపాడుకునే మార్గం ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీద జీలుగుమిల్లి శ్రీ జగదాంబ అమ్మవారి 69వ వార్షికోత్సవాలు ఘన ప్రారంభం

విజేత జీలుగుమిల్లి
జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఉన్న శ్రీ జగదాంబ అమ్మవారి దేవస్థానం లో 69వ వార్షికోత్సవ మహోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘనంగా ప్రారంభించారు.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు సంప్రదాయ పూర్ణకుంభ స్వాగతం పలికారు. గరగ నృత్యాలతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుభిక్షం కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జీలుగుమిల్లి జగదాంబ అమ్మవారి ఆలయం ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు తన వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ ఆరు రోజుల పాటు జరిగే ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, టిడిపి మండల అధ్యక్షులు సుంకవెల్లి సాయి, ఆలయ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు, చిర్రి కృష్ణయ్య, చిర్రి శ్రీనివాస్, నాలి శ్రీనివాస్,తోట బాలు తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు కక్కిరాల రవికుమార్, కొండపల్లి దుర్గాప్రసాద్, కొండపల్లి వీర్రాజు, ఎన్.సత్యం, గద్దె సుబ్రమణ్యం, చిర్రి నాగరాజు, రాపాక రాజేష్, సాదు చెన్నారావు, కక్కిరాల అప్పారావు, మాతంశెట్టి కిషోర్, కక్కిరాల రాము, కోరుకొండ సూరిబాబు, నారద నరేంద్ర, ఉలవల శివ, కోల మధు, సిహెచ్ శేఖర్, పి.జయబాబు, గంధం పద్మారావు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, బొలగాని అఖిల్, ఉండవల్లి కిరణ్ కుమార్, కక్కిరాల



మురళి, ఉలవల వెంకటేశ్వరరావు, పాలోజి దుర్గప్రసాద్, మైలవరపు రాము, పెట్టూరి రాంబాబు, సిహెచ్ అశోక్ కుమార్, కుంజా ప్రేమ్ కుమార్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉత్సవాలు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కొన్ని రోజుల పాటు కొనసాగనున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.



## ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం అయ్యేలా ప్రోత్సహించాలి

### -జిల్లా నోడల్ అధికారి డాక్టర్. రఘు

నాగులాపురం
గూడూరు మండలం నాగులాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను ఆకస్మికంగా సంచార చికిత్స కార్యక్రమా జిల్లా నోడల్ అధికారి డాక్టర్. రఘు గారు తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ జన్మనిచ్చిన ఏ తల్లి చనిపోకూడదు,జన్మించిన ఏ శిశు వు మరణించకూడదు అనే నినాదంతో ఆరోగ్య సేవలు అందించాలని తెలిపారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం అయ్యేలా ప్రోత్సహించాలని తెలియజేశారు. గర్భిణిలకు పోషకాహారముపై,రక్తహీనతపై ,ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించినారు.ముఖ్యంగా చిన్న పిల్లల్లో నిమోనియా,తక్కువ బరువుతో పుట్టడము, ,శ్వాసఆడకపోవడము,శరీర ఉష్ణోగ్రతలు సక్రమంగా ఉండకపోవడము,పోషకాహార లోపంతో బాధపడేవారికి కర్నూలు సర్వజన ఆసుపత్రిలోని పౌష్టికాహార పునర్వాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు.ఈ కార్యక్రమములో సామజిక ఆరోగ్య అధికారి ఉమా మహేశ్వరి,ఆరోగ్య కార్యకర్త కృష్ణవేణి,ఆశా కార్యకర్తలు, మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు

## ఎస్ ఎల్ ఎం చైతన్య హై స్కూల్ నందు ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న న్యూరాలజిస్ట్ గోపాలం శివన్నారాయణ

### అలరించిన విద్యార్థులు, చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

విజేత-మంగళగిరి
ద్వారకా నగర్ లోని ఎస్ ఎల్ ఎం చైతన్య హైస్కూల్లో హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ నన్నపని నాగేశ్వరరావు , వల్లభనేని వాణి ముఖ్య అతిథులుగా విచ్చేశారు . గోపాలం శివన్నారాయణ మాట్లాడుతూ, తల్లిదండ్రులు భారతమాత మనకు కావలసిన విద్య, వైద్యం,ఉపాధి వంటి అన్ని సౌకర్యాలను అందిస్తున్నారు కాబట్టి మనం ఈ ముగ్గురికి రుణపడి ఉంటామని ఈ ముగ్గురి సేవలను గుర్తు చేసుకుంటూ నిస్వార్థంతో నిజాయితీగా బ్రతకాలని హితవు పలికారు. నన్నపనేని నాగేశ్వరరావు మాట్లాడుతూ తల్లి బిడ్డలకు మంచి ఆహారాన్ని అందించాలని బయట దొరికే చిరుతిళ్లు జంక్ ఫుడ్స్ నుండి పిల్లలను దూరంగా ఉంచాలని అన్నారు. వల్లభనేని వాణి మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎం చైతన్య విద్యార్థులు ఇంగ్లీష్ గ్రామర్ నందు మంచి నైపుణ్యం కలిగి ఉంటారని అన్నారు. నిర్మల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల వివి ప్రసాద్ మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎం చైతన్య యాజమాన్యం పేద మధ్యతరగతి కుటుంబాలకు క్వాలిటీ విద్యను అందుబాటు ఫీజులతో అందిస్తోందని అటువంటి ఎస్‌ఎల్‌ఎం చైతన్య సంస్థలను ప్రోత్సహించాలని అన్నారు. నాలుగు దశాబ్దాల పాటు మంగళగిరిలో నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెచ్చిన కొల్లి నాగేశ్వరరావు మాస్టారు, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ రిటైర్డ్ హెడ్ మాస్టర్ కొమ్మూరి పూర్ణచంద్రరావు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ జిఎల్ రామ్మోహన్రావు, అనపర్తి జూనియర్ కళాశాల రిటైర్డ్ లెక్చరర్ బిట్ర ఉదయభాస్కర్, ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రెసిడెంట్ మద్దుల ప్రసాద్, రిటైర్డ్ ఎంఈఓ సిహెచ్ జార్జి, వెటర్నరీ డాక్టర్ సురేష్, ఫిజియోథెరపీ డాక్టర్ వీరయ్య లను ఘనంగా సత్కరించారు . ఎస్‌ఎల్‌ఎం పూర్వ విద్యార్థి మద్దుల కిషోర్ (ఎన్నారై) వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పదో తరగతి చదువుతున్న రేష్మి, ప్రణతి, సబిహాలకు పదివేల రూపాయలు బహుమతిని అందించారు. ఈ వార్షికోత్సవ వేడుకలలో విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి




## పద్మశాలి పట్టణ ఆరోగ్య కేంద్రం ప్రయోగశాల పరిశీలన :

గుంటూరు జిల్లా ఇంచార్జ్ తెనాలి
24.02.26పద్మశాలి పట్టణ ఆరోగ్య కేంద్రం ప్రయోగశాలను మంగళవారం పరిశీలించి కీటక జనిత వ్యాధుల తీవ్రత , క్షేత్రస్థాయిలో సేకరించిన రక్తపూతల నమూనాలను వారంనకు రెండు పర్యాయములు ప్రయోగశాలకు పంపించుచున్నది లేనిది తదితర అంశములను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు , సలహాలను ల్యాబ్ టెక్నీషియన్ కు తెలియజేయడం జరిగినదని వైద్యాధికారి డాక్టర్ దివి కిషోర్ కుమార్ , పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, యుఎల్ బి ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్ దీపాల శ్రీనివాసరావు , ల్యాబ్ టెక్నీషియన్ ఆరె శ్రీవిద్య , డీఈవో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# పెండింగు క్లెయిములను వెంటనే చెల్లించాలి

## ఏఐటీయూసీ నాయకులు డిమాండ్
## భవననిర్మాణ కార్మికుల భారీ ధర్నా

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: భవననిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డులో ఆరేళ్లుగా పెండింగులో ఉన్న 46 వేల క్లెయిముల సొమ్మును వెంటనే లబ్ధిదారులకు చెల్లించాలని కోరుతూ భవన నిర్మాణ కార్మికులు భారీ ధర్నా నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ అఖిల భారత భవన మరియు ఇతర నిర్మాణ కార్మికసంఘం ఎఐటియుసి ఇచ్చిన జాతీయస్థాయి పిలుపులో భాగంగా తాడేపల్లిగూడెం తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా జరిగింది. పట్టణం పరిసర గ్రామాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో ధర్నాలో పాల్గొన్నారు. పెండింగు క్లెయిములు చెల్లించాలని, ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని, వారు పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా భవననిర్మాణ కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, వెల్ఫేర్ బోర్డులను క్రియాశీలంగా పని చేయించాలని కోరుతూ ఎఐటియుసి అనుబంధ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికసంఘం దేశవ్యాప్త ఆందోళన చేపట్టిందన్నారు. జాతీయస్థాయి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిరసన దినం పాటిస్తున్నారని , అందులో భాగంగా రాష్ట్రంలో ఎమ్మార్వో కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వెల్ఫేర్ సెస్సును ఒకటి నుండి రెండు శాతం వసూలు చేయడానికి 1996 నాటి కేంద్ర చట్టంలో అవకాశం కల్పించారని, ప్రస్తుతం మన రాష్ట్రంలో ఒక శాతం సెస్సు మాత్రమే వసూలు చేస్తున్నారని, దాన్ని రెండు శాతంగా పెంచి, కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సంక్షేమానికి వసూలు చేస్తున్న సెస్సును కార్మికులకు



మాత్రమే ఖర్చు చేయాలని, సెస్సును ఇతర పథకాలకు దారి మళ్లించడం చట్ట విరుద్ధమని సోమసుందర్ అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కాని పక్షంలో తమ ఆందోళన ఉధృతం చేస్తామని , అవసరమైతే "ఛలో ఉప ముఖ్యమంత్రి కార్యాలయం" కార్యక్రమానికి పిలుపు ఇస్తామని ఆయన హెచ్చరించారు.

ఎఐటియుసి ఏరియా సమితి అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన 46 వేల క్లెయిములను వెంటనే చెల్లించాలని, ఈ విషయమై కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. దీనిపై కార్మికుల్లో ఉన్న అసంతృప్తిని ప్రభుత్వం గమనించాలన్నారు. లేనిపక్షంలో కార్మిక ఉద్యమం ఉధృతం అవుతుందని చెప్పారు.

ఏరియా భవననిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేసి సంక్షేమ పథకాలను నీరుకార్చిందని, బోర్డు నిధులను పక్కదారి పట్టించిందని అన్నారు. అందుకే భవన నిర్మాణ కార్మికులు కూటమి కి పెద్ద ఎత్తున మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు.

వెల్ఫేర్ బోర్డు చైర్మన్ వలవల బాబ్జీ, స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి గట్టిగా కృషి చేస్తున్నారన్నారు. అయితే ప్రభుత్వం ఇంకా స్పందించకపోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారని,పెండింగ్ క్లెయిములు పరిష్కారం చేస్తే కార్మికులు సంతృప్తి చెందుతారని శ్రీనివాస్ అన్నారు. జిల్లా భవననిర్మాణ కార్మికసంఘం కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించే పథకం వెల్ఫేర్ బోర్డులో గతం నుండి అమల్లో ఉందని, ఆ పథకాన్ని తప్పనిసరిగా బోర్డు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. యాభై ఏళ్ళు వయసు నిండి పనినుండి విరమించుకున్న కార్మికులకు పింఛను ఇవ్వాలని కోరారు. యూనియన్ జిల్లా నాయకులు మెండెం జేమ్స్ మాట్లాడుతూ ఎన్నికల ముందు వెల్ఫేర్ బోర్డులో పెండింగు క్లెయిములు చెల్లిస్తామని కూటమి నాయకులు హామీ ఇచ్చారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా పెండింగు క్లెయిములను ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. వెంటనే పాత క్లెయిములు చెల్లించాలని కోరారు.

ఎఐటియుసి ఏరియా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కళింగ లక్ష్మణరావు, ఏరియా కార్యనిర్వాహక కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర



కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, ఏరియా భవన నిర్మాణ కార్మికసంఘం కార్యదర్శి పంతం రామకృష్ణ, కోశాధికారి మాదు శ్రీనివాస్, యూనియన్ సీనియర్ నాయకులు రాజా వెంకట్రావు , కాకర్ల రాంబాబు, పిల్లంగోళ్ల కృష్ణ , పుల్లా శ్రీనివాస్, తాడేపల్లి రాజు , కర్రి గోవిందు, కల్లూరు బాలాజీ, పెరికల శివరామకృష్ణ, బాయిశెట్టి మాధవ, ఆరుగొలను విజయదుర్గా భవన నిర్మాణ కార్మికసంఘం నాయకులు, నూకల సత్యనారాయణ, గోపిరెడ్డి నాగ చంద్రరావు , గోదావరి గ్రామీణ భవన నిర్మాణ కార్మికసంఘం నాయకులు గంధం సత్యనారాయణ, తాతకుంట్ల శ్రీనివాస్, కంకిపాటి రాజు, చింతల రాజు, శీలి ఆనందం, పాలూరి సుబ్రహ్మణ్యం, సిద్ధిరెడ్డి సత్యనారాయణ, ఇరుళ పోతురాజు, బండి నాగేంద్ర , సింగవరపు సునీల్ , నాయకత్వం వహించారు.

అనంతరం తహశీల్దారు

టి. రాజరాజేశ్వరి కి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. వినతిపత్రాన్ని కలెక్టర్ కు పంపిస్తామని తహశీల్దార్ తెలిపారు.

---

## అంగన్వాడీలుకి కనీసం వేతనం 26, వేలు రూపాయలు అమలుచేయాలి,

### -సంక్షేమ పథకాలు అమలు చేయాలి రేపల్లె ప్రాజెక్ట్ ఆఫీసు వద్ద అంగన్వాడీ వర్కర్స్ రిలే నిరాహారదీక్షలు..

రేపల్లె ..24.02.26 అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు), అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి) సంఘాల ఉమ్మడి పిలుపు మేరకు రేపల్లె ప్రాజెక్ట్ కార్యాలయంలో వద్ద సిఐటియు, ఏఐటియుసిగా రిలే నిరాహారదీక్షలు అంగన్వాడీ వర్కర్లు నిర్వహించారు,ముందుగా అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ సీనియర్ నాయకులు దీక్షలో పాల్గొన్నవారికి పూలదండలు వేసి దీక్షను ప్రారంభించారు.ఈ దీక్షలను ఉద్దేశించి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షురాలు కే. ఝాన్సీ మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీలను గత ప్రభుత్వాలు ఈ ప్రభుత్వాలు పట్టించుకోకుండా మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,ప్రస్తుత బడ్జెట్లో అంగన్వాడి మహిళల వేతనాల పెంపుదల కోసం ప్రకటించకపోవడం అన్యాయం,అన్ని సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలి,వేసవి మే నెల మొత్తం సెలవులు ఇతర రాష్ట్రాల్లో లాగా అమలు చేయాలి,అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే ఫీడింగ్ క్వాలిటీ పెంచాలి, ఆన్లైన్లో పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు,ఎన్నో ఆశలతో ఈ ప్రభుత్వం పై మహిళలు నమ్మకం పెట్టుకున్నప్పటికీ మహిళా పక్షపాతి ప్రభుత్వం అనే మాటలు చెప్పుకుంటూ మహిళలను రోడ్డు మీదకు తీసుకొస్తానని అన్నారు, అంగన్వాడీ



వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి అనుబంధం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వాణి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలి,రిటైర్డ్ అయిన వారికి గ్రాడ్యుటి ఇస్తామన్న హామీని అమలుచేయాలని,42 రోజులు పోరాటం చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ గత ప్రభుత్వం ఇచ్చిన మినిట్స్ కాపీ హామీలు అమలుచేయాలి అని డిమాండ్ చేశారు, రిలే నిరాహారదీక్షలు ముగింపులో మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలిపారు,ఈ రిలే నిరాహార దీక్షలుకు సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సి హెచ్.మణిలాల్, ఏఐటియుసి నాయకులు పి.బిక్షాలు, (అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం)ఐద్వా నాయకులు సుదీప్తి ధనమ్మ,అహల్య మద్దతు తెలిపారు, ఈ కార్యక్రమంలో సిఐటియు,ఏఐటియుసి అనుబంధ సంఘాల అంగన్వాడీ వర్కర్స్ నాయకులు ఎస్.నిర్మల జ్యోతి,ఎన్ కృష్ణకుమారి,డి.జ్యోతి,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



## 29 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 19 లక్షలతొమ్మిది వేల 25 7రూపాయలు చెక్కులు పంపిణీ

రేపల్లె

రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజలెవరూ వైద్య ఖర్చుల నిమిత్తం అప్పులు పాలు కాకూడదన్న సీఎం చంద్రబాబు ఆలోచన మేరకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి కింద ప్రజలకు సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందజేస్తోంది. మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ చొరవతోఈమేరకు రేపల్లె క్యాంప్ ఆఫీసులో 29 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ. 19,09,257 ( 19లక్షల 9వేల 257 రూపాయలు) విలువైన చెక్కులు, ఎల్వోసీలు పంపిణీ చేసిన మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్లి రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని శివప్రసాద్ అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జీవి నాగేశ్వరరావు అజయ్ కుమార్ ధర్మ తేజ అగస్త్య శాస్త్రి పాల్గొన్నారు

## ముగిసిన క్షయ వ్యాధి వారోత్సవాలు...




రేపల్లె

రేపల్లె టిబి యూనిట్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి వారోత్సవాల్లో భాగంగా సోమవారం నాడు జాతీయ క్షయ వ్యాధి వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈనెల 17వ తేదీ నుండి 23వ తేదీ వరకు వారోత్సవాలు రేపల్లె ప్రభుత్వ టీబీ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల అధికారి కే పృథ్వి గణేష్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారులక్షణాల్లో భాగంగా రెండు వారాలకు జ్వరం దగ్గు జలుబు బరువు తగ్గటం ఆయాసం ఛాతిలో నొప్పి రావడం వంటి ఏ లక్షణం ఉన్న సరే వెంటనే దగ్గర్లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో కళ్ళే పరీక్ష చేయించుకోవాలన్నారు రోగికి పోషకాహార నిమిత్తం ప్రతినెల వారి అకౌంట్లో వెయ్యి రూపాయలు డి బి టి ద్వారా జమ చేస్తారని సూపర్వైజర్ జి చక్రధర్ తెలిపారు... ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు శ్రీమన్నారాయణ జీవన్ టిబిహెచ్ వి శ్రీధర్ ఎల్ టి అన్నపూర్ణ లెప్రసీ విభాగం నుంచి డిపిఎం సారంగపాణి పి వెంకటేశ్వరరావు హెచ్ఐవి మలేరియా సిబ్బంది ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు

## గంగడి పాలెం గ్రామంలో పెండింగ్ ఇళ్ల పట్టాలు పంపిణీ



రేపల్లె

రేపల్లె రూరల్ మండలం గంగడి పాలెం పంచాయితీలోని జొన్నవారిపాలెంలో 2009వ సంవత్సరం నుంచి పెండింగ్ లో ఉన్న ఇళ్ల స్థలాల పట్టాలను ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు సర్పంచి చిప్పల పార్థసారథి మత్స్యకార సొసైటీ అధ్యక్షులు నాయుడు శివరామకృష్ణ లు కలిసి సుమారు 17 సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లారు మంత్రి ఆదేశాలతో అధికారులు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేత



రేపల్లె

మంత్రి అనగాని సత్యప్రసాద్ , టీడీపీ నేత అనగాని శివప్రసాద్ చొరవతో జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో నిజాంపట్నం మండలానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. ఆముదాలపల్లి గ్రామానికి చెందిన మరక నాగయ్యకు రూ.1,31,000, మొండ్రేడు గ్రామానికి చెందిన కొండేపు సాంబయ్యకు రూ.58,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం రేపల్లె టీడీపీ కార్యాలయంలో టీడీపీ నేత అనగాని శివప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం మండల తెలుగు యువత అధ్యక్షుడు పందరబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు

# ఈ నెల 28నే పెన్షన్ల పంపిణీ

రేపల్లె
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలి నెల నుంచే వృద్ధులు, వితంతువులు, కల్లుగీత కార్మికులు, నేత కార్మికులు, ఒంటరి మహిళలు, డప్పు కళాకారుల సామాజిక భద్రతా పెన్షన్ల కింద నెలకు రూ.4000 అందిస్తున్నారు. వికలాంగులు, కుష్టు వ్యాధిగ్రస్తులకు రూ.6000, పూర్తి వికలాంగులకు రూ.10,000, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నెలకు రూ.10000 ఆర్థిక సాయం అందిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా 63.12 లక్షల పింఛన్‌దారులకు ప్రతీ నెలా ఒకటో తేదీనే రూ.2743.99 కోట్లు సచివాలయ సిబ్బంది లబ్దిదారుల ఇంటివద్దనే పంపిణీ చేస్తున్నారు. ఒకటో తేదీ సెలవు వస్తే ముందు రోజునే పంపిణీ ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. కాగా, ప్రభుత్వం తాజా ఆదేశాల మేరకు ఈ నెల 28వ తేదీ పెన్షన్లు పంపిణీ చేసేందుకు రంగం సిద్దం అయిది. ఆ రోజున ఎవరికైనా అందక పోతే మార్చి 2న లబ్దిదారులకు అందించనున్నారు.



# ఈనెల 27న గుంటూరులో జాబ్ మేళా

రేపల్లె
జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ గుంటూరు వారి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జాబ్స్ కోఆర్డినేటర్ డిఆర్డిఏ సీడాప్ సి.హెచ్.అరుణ్ మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాఫీ డే సంస్థ 150 టీం మెంబర్స్ ను ఎంపిక చేసేందుకు ఇంటర్వ్యూలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. వేతనం రూ 15 వేల నుండి రూ 17వేల వరకు ఉంటుందన్నారు. గుంటూరులోని డిఆర్డిఏ..వెలుగు ఆఫీస్ కలెక్టర్ బంగ్లా రోడ్ ఆపోజిట్ ఐబి గెస్ట్ హౌస్ గుంటూరు నందు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఆయన తెలిపారు. ఉదయం గం 10 లకు ఇంటర్వ్యూకు హాజరయ్యే యువతి యువకులు సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్లు నకలు, రేషన్ కార్డు జిరాక్స్,ఆధార్ జిరాక్స్ మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో శుక్రవారం ఉదయం హాజరుకావాలని అరుణ్ తెలిపారు. అవసరమైనచో వివరాలకు 72072 18883 నెంబర్ తో సంప్రదించగలరు.

# సి బెళగల్ మండలం పోలుకల్లు గ్రామంలో శ్రీ చె న్నా సోమేశ్వర స్వామి రథమహోత్సవములు.

కోడుమూరు
కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలం పోలుకలు గ్రామంలో స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర ఫాల్గు శుద్ధ నవమి నుండి ఫాల్గుణ బహుళ పాడ్యమి వరకు 25-02-20128 తేదీన బుధవారము నుండి 04-03-2026 తేదీ బుధవారము వరకు నిర్వహించు కార్యక్రమ వివరములు 25-02-2026 తేదీ బుధవారం నుండి27-02-2026 తేదీ శుక్రవారం వరకు పుష్పరథ ఉత్సవములు జరుగును, 28-02-2026 తేదీన శనివారము మరియు 01-03-2026 తేదీన ఆదివారమున ప్రభ తోలుబొమ్మలాట నిర్వహిస్తారు,

02-03-2026 తేదీన సోమవారము రాత్రి రథోత్సవము నిర్వహిస్తారు 2,3,4 తేదీలలో (3రోజులు) అన్నదానం జరుగును,02-03-2026వ తేదిన సోమవారము రాత్రి 9-00 గంటలకు రేలారే రేల & గంగ జానపద పాటలు నృత్య ప్రదర్శన, సినీ సంగీత విభావరి, మిమిక్రీ కార్యక్రమాలు నిర్వహిస్థారు, 03-03-2026 తేదీన మంగళవారము పారువేట ఉత్సవం రాత్రి 9-00 గంటలకు తోలుబొమ్మలాట తేది 04-03-2026 బుధవారము వసంతోత్సవము జరుగును. ఆహ్వానించువారు శ్రీ చే న్న సోమేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త పద్మనాభరెడ్డి మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు




# బండిఆత్మకూరు మండలంలో ఇంటర్ పరీక్షలకు 07 మంది గైర్హాజరు

నంద్యాల జిల్లా : బండి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షలకు 07మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు చిఫ్ సూపరిండెంట్ వెంకట నారాయణ తెలిపారు. వారు మాట్లాడుతూ.. తెలుగు పరీక్షకు 170 మందికి గాను 169, హిందీ పరీక్షకు 41 మందికి గాను 40, సాంస్కృతం పరీక్షకు 7 మందికి గాను 5 మంది మరియు వొకేషనల్ జీ.ఎఫ్.సి. పరీక్షకు 44 మందికి గాను 41 మంది విద్యార్థులు హాజరయ్యారని మొత్తం 262 మందికి గాను 255 మంది విద్యార్థులు హాజరయ్యారని వివరించారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలను సి.సి. కెమెరాల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు





# స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించిన బిజెపి నాయకులు..

**-పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం**

**చెత్తను రోడ్లపై వేయకుండా నివారిద్దాం**

రేపల్లె
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాపట్ల జిల్లా బిజెపి నాయకులు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని కార్యకర్తలు నడుమ ప్రారంభించి వీధులలో క్లీన్ చేస్తూ రోడ్లు మీద చెత్త వేయకూడదని ప్లాస్టిక్ వాడకం నిషేధమని మన పరిసరాలు మనమే శుభ్రంగా ఉంచుకోవాలని చెత్త రోడ్లమీద వేయడం వల్ల ప్లాస్టిక్ వాడకాల వల్ల అంటువ్యాధులు అనేక రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కాశి చల్లార్చిన నీటిని తాగాలని మున్సిపాలిటీ వారు వచ్చినప్పుడు మాత్రమే వ్యర్థాలు ఆయా ఆటో రిక్షాలలో వేయాలని బాపట్ల బిజెపి అధ్యక్షులు కొండబాబు హితవు పలికారు
ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పిన్ని సాంబశివరావు పితా రవి డానియల్,ఏసన్న పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఇలాంటి కార్యక్రమాలు ప్రతి నియోజకవర్గంలో జరుగుతాయని బిజెపి అధ్యక్షులు పిలుపునిచ్చారు

# కొత్త బార్లకు నోటిఫికేషన్ విడుదల

**- జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి నరేష్ కుమార్**




రేపల్లె
బాపట్ల జిల్లాలో మిగిలిపోయిన ఐదు బార్ల కేటాయింపు నకు ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది అని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి నరేష్ కుమార్ తెలిపారు బాపట్ల మున్సిపాలిటీలో రెండు రేపల్లెలో 3 బార్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు ఆసక్తి గలవారు ఐదు లక్షల రూపాయలు అప్లికేషన్ ఫీజు పదివేల రూపాయలు ప్రాసెసింగ్ ఫీజులతో మార్చి రెండో తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఆన్లైలేదా నేరుగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు

# అబద్ధాల పునాదులపై పుట్టిన పార్టీ వైసిపి

## -మంత్రి సత్య ప్రసాద్ విమర్శ



రేపల్లె
వైఎస్ఆర్సిపి పార్టీ అబద్ధాల పునాదులపై పుట్టిన పార్టీ అని రాష్ట్ర రెవిన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పాలకుల నిర్ణయాల వల్ల రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోయిందని విమర్శించారు వైసీపీ నేతలు చేస్తున్న రాజకీయాలు అత్యంత నీచంగా ఉన్నాయన్నారు చివరకు దేవుని కూడా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆయన మండిపడ్డారు శాసనమండలి వంటి గౌరవప్రదమైన సభలోకి దేవుని ఫోటోలను చెప్పులతో పట్టుకొచ్చిన తీరు సంస్కృతికి అద్దం పడుతున్నదని అన్నారు జగన్మోహన్ రెడ్డి పాలన పై విసిగిపోయిన ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా బుద్ధి చెప్పారని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు

# అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై విద్యార్థులకు మాక్ డ్రిల్ పై అవగాహన





రేపల్లె
వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఇంటిలో గాని ఆరుబయటలో గాని అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై స్థానిక రామకృష్ణ పబ్లిక్ స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు రేపల్లె అగ్నిమాపక శాఖ సిబ్బంది అవగాహన మాక్ డ్రిల్ నిర్వహించారు అగ్ని ప్రమాదాలు నివారణ ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తగు సూచనలు సలహాలు ఫైర్ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించి మంటలను ఆర్పే విధానం యంత్రాల సహాయంతో డెమో నిర్వహించి అవగాహన కల్పించారు అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 101 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని విద్యార్థులకు ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు సూచించారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కె అపర్ణ ఉపాధ్యాయులు స్థానిక ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు

# నేడు టి.ఎం.రావు హై స్కూల్ వ్యవస్థాపకుల 82వ సంస్మరణ దినోత్సవం

రేపల్లె
మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల వ్యవస్థాపకుల 82 వ సంస్మరణ దినోత్సవం ఈ నెల 25న నిర్వహించనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ ఉదయం నుంచి పాఠశాలలో కార్యక్రమాలతో పాటు, పాఠశాల వ్యవస్థాపకుల సంస్మరణ దినోత్సవం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులతో పాటు పలువురు వక్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు. సభానంతరం విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతి ప్రధానం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు




# జి సి సి పద్ధతిని రద్దుచేసి విద్యుత్ బస్సులను నేరుగా ఆర్టీసీ కేటాయించాలని డిమాండ్ చేస్తూ రేపల్లె డిపోలో ధర్నా నిరసన

రేపల్లె.
ఆర్టీసీ డిపోల మూసివేత, పినకిల్ ప్రైవేట్ కంపెనీకి విద్యుత్ బస్సుల పేరిట ఆర్టీసీ స్థలాలను కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్ఎంయు ఆధ్వర్యంలో ధర్నా. నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రేపల్లె ఆర్టీసీ డిపో గ్యారేజ్ గేట్ నిరసన ధర్నా నిర్వహించట్టం జరిగింది.ఈ కార్యక్రమం లో డిపో అధ్యక్షులు కార్యదర్శులు జి శ్రీనివాసరావు కే శ్రీనివాసరావు గ్యారేజీ అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్ వెంకటనారాయణ లు మాట్లాడుతూ పినకిల్ ప్రైవేట్ ఇ-బస్సు యాజమాన్యం బారి నుండి మన డిపోని జి సి సి పద్దతిని రద్దుచేసి,విద్యుత్ బస్సులను నేరుగా ఆర్టీసీకే కేటాయించాలని అన్నారు, ప్రస్తుతం ఏపీఎస్ ఆర్టీసీలో తీవ్ర మార్పులు వేగవంతంగా చేస్తున్నారు, ప్రైవేటీకరణ స్థాయినుంచి డిపోల మూసివేత చేస్తున్నారు,కేంద్రప్రభుత్వం దేశంలోని ముఖ్య నగరాలలో కాలుష్య నివారణ సాకుతో జి.సి.సి (గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్) పద్ధతిలో విద్యుత్ బస్సులను నడపడానికి పీఎం- ఈ పథకాన్ని తెచ్చింది,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో 88 తేదీ 11.12.24న ద్వారా 2029 నాటికి 100% ఆర్టీసీ బస్సులు విద్యుత్ బస్సులు గా మార్చాలని జీవో ఇచ్చింది. ఇందులో భాగంగా ప్రస్తుతం ఏపీఎస్ ఆర్టీసీలో 750 ప్రైవేటు విద్యుత్ బస్సులు 11 నగరాలలో 12 డిపోలలో పూణేకు చెందిన పినకిల్ కంపెనీ ద్వారా ప్రవేశిస్తున్నాయి,దీనితో 45రోజుల్లో నెల్లూరు-2, గుంటూరు-2, విద్యాధరపురం,మంగళం డిపోలను పూర్తిగా ఖాళీచేసి పినకిల్ కంపెనీకి అప్ప చెప్ప పోతున్నట్లు పత్రికలో ప్రకటనలు వస్తున్నాయ.ఈ నాలుగు డిపోలతో పాటు గాజువాక,కాకినాడ, కడప, అనంతపురం, కర్నూలు 6డిపోలలో సగం గ్యారేజీలను ఈ కంపెనీకి ఇవ్వనున్నారు,ప్రైవేట్ విద్యుత్ బస్సుల కోసం సివిల్,ఎలక్ట్రికల్ పనుల కోసం విశాఖపట్నంలోని సింహపురి డిపోను, మంగళగిరిలో అమరావతి డిపోను గ్రీన్ ఫీల్డ్ డిపోలుగా ప్రభుత్వ స్థలాలలో ఆర్టీసీ నిర్మించనున్నది.దీనివలన 6 వేల కోట్ల రూపాయల విలువగల ఆర్టీసీ ప్రభుత్వ స్థలాలు పినకిల్ కంపెనీ పరమవుతాయి, ప్రస్తుతం వచ్చే 750 బస్సులతో పాటు మరో 1050 బస్సులు రెండవ విడతగా రానున్నాయి,ఇవి వస్తే



మరో 19డిపోలను మూసివేయనున్నారు,ఫలితంగా ఆర్టీసీ బస్సులు కనుమరుగై మొత్తం ప్రైవేట్ విద్యుత్ బస్సులు వచ్చి ఏపీఎస్ఆర్టీసీ బోర్డు మాత్రమే మిగులుతుంది అని అన్నారు,ఈ కార్యక్రమంలో డిపో ఎన్ ఎం యు చైర్మన్ బ్రహ్మరాజు అధ్యక్షులు జి శ్రీనివాసరావు డిపో కార్యదర్శి కే శ్రీనివాసరావు గ్యారేజీ అధ్యక్షులు బి శ్రీధర్ కార్యదర్శి వాకా నారాయణ సభ్యులు అంతర్వేది సాంబశివరావు గోపి మురళి ఎం వి రమణ శ్రీనివాసరావు రవి హరి తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీలకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలి.

## - కర్నూలు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు పాల్గొన్నారు.

కోడుమూర్ ఫిబ్రవరి 24.

అంగన్వాడీల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా రెండవ రోజు కోడుమూరు గూడూరు బెలగల్ కర్నూల్ రూరల్ మండలం నుండి 200 పైగా అంగన్వాడి హెల్పర్లు రిలే దీక్షలో కూర్చున్నారు ఈ దీక్షలకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు హాజరై మాట్లాడారు ఆయన మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించలేక పని భారం పెరిగి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు అయినా రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ అంగన్వాడీలకు బడ్జెట్లో సరియైన న్యాయం చేయడం లేదు ప్రస్తుతం జరుగుతున్న కేంద్ర రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో శిశు సంక్షేమ శాఖకు బడ్జెట్ కేటాయించడంలో చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారు దేశవ్యాప్తంగా 26 లక్షల మంది అంగన్వాడి సెంటర్లు నడుపుతున్నారు మరి ప్రతి అంగన్వాడి సెంటర్ కు 50 కుటుంబాలతో నిత్యం సంబంధాలు ఉంటాయి అంగన్వాడీలు ఐదు శాఖలకు సంబంధించిన సేవలు చేస్తున్నారు వైద్య విద్య రెవిన్యూ పోలీసు వంటి శాఖల పనులు అంగన్వాడీలతో చేయిస్తున్నారు పిల్లలకు చదువు చెప్పడం గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం గురించి చూసుకోవడం బాల్యవివాహాలు చేస్తే అరికట్టడం ఓటరు జాబితాను సరిచేయడం రాయడం వంటి అలాగే సంక్షేమ పథకాలకు కావలసిన సర్వేలు చేయడం వంటి సేవలను చేస్తున్నారు ఎన్ని రకాలు సేవలు చేస్తున్న అంగన్వాడీలను చిన్నచూపు చూస్తున్నాయి ఈ ప్రభుత్వాలు గత ప్రభుత్వంలో 42 రోజులపాటు సమ్మె చేస్తే ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉండి సమ్మె శిబిరాల దగ్గరకు వచ్చి రాబోయే రోజుల్లో మా ప్రభుత్వం వస్తుంది వంద రోజుల్లో మీ సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రితో సహా ప్రస్తుతం మంత్రులందరూ ఎమ్మెల్యేలు కూడా మాట ఇవ్వడం జరిగింది ఇప్పుడు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న అంగన్వాడి సమస్యలపై కన్నెత్తి కూడా చూడడం లేదు ఈ జిల్లాలో 18 వేల మంది అంగన్వాడీ టీచర్లు 18,000 మంది అంగన్వాడి హెల్పర్లు ఉన్నారు వీరందరూ కూడా ఈ ప్రభుత్వం ఏదో సహాయం చేస్తుందని ఎదురుచూస్తున్నారు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడం ప్రభుత్వం యొక్క కనీస బాధ్యత 2018 సంవత్సరంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించి అంగన్వాడి స్థితిగతులపై సర్వే చేయిస్తే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆ కమిటీ నిర్ణయించి ప్రభుత్వ



ముందు పెట్టింది జీవో కూడా అమలు చేయించారు కానీ ప్రభుత్వాలు అమలు చేయడం లేదు ప్రస్తుతం ఇస్తున్న వేతనానికి ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తే వర్కర్ కు 11000 హెల్పర్ కు 7000 వచ్చింది పెరిగిన నిత్యవసర ధరల వల్ల ఈ జీతాలతో కుటుంబాలను పోషించలేక చాలామంది అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంగన్వాడీలకు న్యాయం చేయాలని వారి డిమాండ్ చేశారు తమ సమస్యల పరిష్కారం కొరకు మార్చి నెల రెండవ తేదీన విజయవాడలో జరిగే మహాధర్నకు కార్మికులందరూ పెద్ద ఎత్తున కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు జిపి వీరన్న గఫూర్మియా అంగన్వాడి హెల్పర్లు మహేశ్వరి గీత వరలక్ష్మి సుజాత అంగన్వాడి హెల్పర్లందరూ పాల్గొన్నారు

# ఎస్సికార్పొరేషన్ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసిదేవి నికలిసిన టి.ఆంజనేయ

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 24 కర్నూల్ జిల్లా డైరెక్టర్.ను మర్యాద పూర్వకంగా కలసిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆంధ్ర ..ప్ర. స్టేట్.డైరెక్టర్.టి.అంజినయ్య. పందికోన ఈరన్న.ఎల్.ఎంపీడీవోఆఫీస్–ఎమ్మిగనూరుకర్నూలు జిల్లా,ఎమ్మిగనూరు స్టానిక ఎంపీడీవో ఆఫీస్ మీటింగ్ హాల్ నందు షెడ్యూల్డు కులముల సేవా సహకార సంఘము ఎస్సీ లబ్ధిదారులకు ఎన్ ఎస్ ఎఫ్ డి సి, ఎన్ ఎస్ కే ఎఫ్ డి సి, మరియు భూమి కొనుగోలు పథకము పథకముల ద్వారా లబ్దిపొందిన లబ్దిదారులకు వడ్డీ మాఫీ అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న సెంట్రల్ గవర్నమెంట్ ఎన్ ఎస్ ఎఫ్ డి సి, ఎన్ ఎస్ కే ఎఫ్ డి సి, ల్యాండ్ పర్చేస్ స్కీము ద్వారా తీసుకున్న లబ్ధిదారులకు వడ్డీ లేకుండా వన్ టైమ్ సెటిల్మెంట్ ఓ టి ఎస్ పథకంపై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసిదేవి కీలకవివరాలనువెల్లడించారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు వడ్డీ భారం లేకుండా అసలు మాత్రమే చెల్లించే సువర్ణావకాశంలభిస్తుంది.31 ఆగస్టు 2025 నాటికి పేరుకుపోయిన మొత్తం వడ్డీని ప్రభుత్వం పూర్తిగామాఫీచేస్తోంది.ఋణగ్రస్తులు తమ రుణానికి సంబంధించిన కేవలం అసలు మొత్తాన్ని ఏప్రిల్ 2026 లోపు చెల్లించి రుణవిముక్తిపొందవచ్చు.గతంలో తీసుకున్న రుణాలు సకాలంలోచెల్లించలేకపోయిన ఎస్సీ వర్గానికి చెందిన అభ్యర్థులు,ముఖ్యంగా కోవిడ్ సమయంలో ఇబ్బందులు పడిన వారికి ఇది గొప్ప అవకాశం.పూర్తి వివరాలు మరియు చెల్లింపు ప్రక్రియ కోసం ఆయా జిల్లాల్లోని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయాన్ని ఏ.పీ ఓ.బి.ఎం.ఎం.ఎస్ ద్వారా, లేదా ఎస్సీ కార్పొరేషన్ ఆఫీస్ నందుసంప్రదించవలసి ఉంటుంది. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ద్వారా కర్నూలు జిల్లాలోని ఉన్న ఋణగ్రస్తులందరికీ అవగాహన పరిచి, లోన్లు రికవర్.ద్వారాతెలియజేయాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి తులసిదేవి సెంట్రల్ గవర్నమెంట్,స్టేట్ గవర్నమెంట్ ఇచ్చిన లోన్స్ తీసుకున్న ఋణగ్రస్తులకు ఋణ బకాయిలను ప్రభుత్వం నుంచి వచ్చిన ఈ సదావకాశంను ఈ ఏప్రిల్ మాసం 2026 చివరి లోపల వడ్డీ లేకుండా వన్ టైమ్ సెటిల్మెంట్ ద్వారా ఋణ విముక్తులు అవ్వాలని తమరి సంస్థ ద్వారా కూడా తెలియజేయాలని కోరారు. ఏప్రిల్ లేదా మే నెలలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొత్త రుణాలు మంజూరు యాక్షన్ ప్లాన్ రెడీ అవుతున్నది. కొత్తవారికి అవకాశం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇప్పుడు తీసుకున్నరుణగ్రహితులందరూ అప్పు చెల్లిస్తే గానికొత్త లోన్లు మంజూరు అవడంలో ఎక్కువ యూనిట్లు సాధించడానికి మనకు అవకాశం ఉంటుంది అని ఈడి తులసిదేవి లబ్ధిదారులకుతెలియపరచడం జరిగింది.తదనంతరం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ డైరెక్టర్ టి.అంజినయ్య ఎస్సీ కార్పొరేషన్ ఈడీ గారికి పూల బొకే, శాలువాతో సన్మాన కార్యక్రమం చేయడం



జరిగింది.తదనంతరం ఎస్సీ కార్పొరేషన్ స్థానిక బస్టాండ్ ఆవరణములో భవనాలను ఎస్సీ లబ్ధిదారుల దగ్గరికి వెళ్లి వాళ్ళు సకాలంలో బాడుగలు చెల్లిస్తున్నారా లేదా వాళ్లు నిజమైన లబ్ధిదారులేనా అని వాటిని పరిశీలించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ఏఈఓవిజయలక్ష్మి,కె.గంధర్వాచారి,డిక్కీ కోఆర్డినేటర్ దిలీపు,స్టానిక ఎంపీడీవో ఆఫీస్ఎ.వోబంగారమ్మ,రాముడు, హ్యూమన్ రైట్స్ వాలంటీర్స్ ప్రాణేష్,పందికోన.ఈరన్న,లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

# పథకాలను సద్వినియోగం చేసుకోండి..– ఏపీఎం సురేష్

కందుకూరు,

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు ఏపీఎం టి. సురేష్ పొదుపు మహిళలకు సూచించారు. వెలుగు కార్యాలయంలో మండల స్థాయి పొదుపు కార్యకర్తలకు సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి ఎం ఈ జి పి పి ఎం జి వై తదితర పరిక పథకాలు మహిళా అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు .సిసి అనిత మాట్లాడుతూ ఫుడ్ అండ్ న్యూట్రిషన్ పథకం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ డిఆర్పి బాలచంద్ర మాట్లాడుతూ పరిశ్రమ స్థాపించడానికి ఈ రంగంలో 35 శాతం రాయితీతో కూడిన రుణం అందిస్తామన్నారు లబ్ధిదారుడి వ్యాపార అభివృద్ధికి ఆర్థిక తోడ్పాటు కల్పిస్తామని సూచించారు సాంకేతిక శిక్షణ మార్కెటింగ్ సహాయం తదితర అంశాలు ద్వారా లాభం పొందవచ్చు అని ఆయన వివరించారు .ఈ కార్యక్రమంలో సిసి శ్రీకాంత్ దేవిక, సిబ్బంది పద్మజ, రజనీ, తదితరులు పాల్గొన్నారు.





# గంజిల్ల బడే సాహెబ్ తాత మహోత్సవం వేడుకల్లో పాల్గొన్న కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు కె.ఆర్ మనోహర్ రెడ్డి

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 24 సద్గురు మహాత్మ గంజల్లి బడేసాహెబ్ తాత ఉరుసు మహోత్సవంసందర్భంగాలిఎల్.వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు కే ఆర్. మురహరి రెడ్డి పార్టీ కార్యకర్తలతో కలసి సద్గురు మహాత్మ గంజిల్లా బడేసాబ్ తాతదర్గానుదర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీనాయకులు కిరణ్ కుమార్,పరమేష్, చిరంజీవి,సూర్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# బాలిశెట్టి శ్రీనివాసరావు ని మర్యాద పూర్వకంగా కలిసిన కందుకూరు ఇంచార్జి పులి మల్లికార్జున,గుడ్లూరు అధ్యక్షులు సన్నిశెట్టి గిరిబాబు

కందుకూరు,



అమరావతి వెలగపూడి అసెంబ్లీ వద్ద జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వాల విషయమై చర్చించుటకు నెల్లూరు పార్లిమెంట్ ఉద్యమి సభ్యత్వాల ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాసరావుని కందుకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పులి మల్లికార్జున రావు, గుడ్లూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సన్నిశెట్టి గిరిబాబు లు మర్యాద పూర్వకంగా కలిసారు. సభ్యత్వాలపై చర్చించిన అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు.వారి వెంట పలువురు కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు తదితరులు ఉన్నారు.అనంతరం సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ని కందుకూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పులి మల్లికార్జున రావు,గుడ్లూరు మండల జనసేన అధ్యక్షుడు సన్నిశెట్టి గిరిబాబు మరియు మండల నాయకులు.మర్యాదపూర్వకంగా కలిసారు.

## స్థానిక.నారాయణ.పాఠశాలలోస్టూడెంట్. కాన్సిరెన్స్ ఘనంగానిర్వహించిన .ప్రిన్సిపాల్.ఏ.జి.యం. రమేష్.కుమార్

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 24




ఎమ్మిగనూరు స్థానిక నారాయణ పాఠశాలలో ఏ.జీ.ఎం…రమేష్.కుమార్ఆధ్వర్యంలో యస్. ఎల్. సి స్టూడెంట్ లెడ్ కాన్ఫిరెన్స్ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభ ను, ప్రదర్శిత వస్తువుల వివరణ విధానము అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్.జోనల్ కో ఆర్డినేటర్ ప్రియాంక మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభ వెతికి తీసే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏ. ఓ. జాకీర్ హుసేన్, డీన్ గిరి ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ లావణ్య,సౌజన్య పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేసిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకుఅభినందనలుతెలియజేశారు

## స్థానిక.నారాయణ.పాఠశాలలోస్టూడెంట్. కాన్సిరెన్స్ ఘనంగానిర్వహించిన .ప్రిన్సిపాల్.ఏ.జి.యం. రమేష్.కుమార్

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 24







ఎమ్మిగనూరు స్థానిక నారాయణ పాఠశాలలో ఏ.జీ.ఎం…రమేష్.కుమార్ఆధ్వర్యంలో యస్. ఎల్. సి స్టూడెంట్ లెడ్ కాన్ఫిరెన్స్ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభ ను, ప్రదర్శిత వస్తువుల వివరణ విధానము అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్.జోనల్ కో ఆర్డినేటర్ ప్రియాంక మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభ వెతికి తీసే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏ. ఓ. జాకీర్ హుసేన్, డీన్ గిరి ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ లావణ్య,సౌజన్య పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేసిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకుఅభినందనలుతెలియజేశారు.

# విద్యార్థులు పరిశ్రమల పట్ల అవగాహన కలిగి ఉండాలి

## -క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న విద్యార్థిని విద్యార్థులు

:




ఎమ్మిగనూరు : ఫిబ్రవరి 24

విద్యార్థులు పరిశ్రమల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీవర్స్ కాలనీ ప్రధానోపాధ్యాయులు బి . నాగభూషణ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీవర్స్ కాలనీ తొమ్మిది , పదో తరగతి విద్యార్థులను ఇండస్ట్రియల్ విజిట్ నిమిత్తం మహబూబ్ ఆటో ఎలక్ట్రికల్ వర్క్ అండ్ స్కానింగ్.కితీసుకువెళ్లారు.ఒకేషనల్ ఉపాధ్యాయురాలు వి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించామని – మహబూబ్ ఆటో ఎలక్ట్రికల్ వర్క్ అండ్ స్కానింగ్ లో విద్యార్థులకు మహబూబ్ క్షుణ్ణంగా ఎలెక్ట్రిక్ అండ్ ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్, మోటార్స్, ఫ్యూజెస్, టైప్స్ ఆఫ్ ఫ్యూజెస్, బ్యాటరీస్, గ్రావిటీ చెకింగ్ ఇన్ బ్యాటరీ, డిఫరెంట్ టైప్స్ ఆఫ్ కనెక్షన్స్, వైరింగ్, ఎర్తింగ్ వంటి వివిధ పరికరాలపై ఒకేషనల్ విద్యార్థులకు వివరించారు. ఈసందర్భంగాప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్స్ కండక్ట్ చెయ్యడం వల్ల విధ్యార్థులు సులువుగా నేర్చుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. అలాగే ఉద్యోగ అవకాశాలకి పునాది అని విద్యార్థులకు వివరించారు. ఇలాంటి ప్రోగ్రామ్స్ గవర్నమెంట్ కండక్ట్ చెయ్యడం విదార్థులకు అదృష్టం అని ఒకేషనల్ ఉపాధ్యాయురాలు వి వెంకటలక్ష్మి విదార్థులను అభినందించారు. కార్యక్రమం లో ఈరన్న , శ్యామ్, వంశీ, వెంకటలక్ష్మి, శ్రీ హరి, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హోటళ్లలో గృహావసర గ్యాస్ సిలిండర్ల వాడకంపై నిషేధం - డిటి

నంద్యాల జిల్లా ఫిబ్రవరి 24 : బండి ఆత్మకూరు మండల కేంద్రంలో మంగళవారం పౌరసరఫరాల సిఎస్ డిటి శ్రీనివాసులు పర్యటించారు. హోటళ్లలో వంటకు వాడుతున్న గ్యాస్ సిలిండర్లను తనిఖీ చేశారు. గృహా అవసరాలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్లను హోటల్లలో ఉపయోగించ రాదని, హోటళ్ల కొరకు ప్రభుత్వం వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాణిజ్య గ్యాస్ సిలిండర్లను మాత్రమే ఉపయోగించాలని హోటల్ యజమానులకు ఆదేశించారు. వారితోపాటు వీఆర్వోలు నాగార్జున, రవీంద్ర, వీఆర్ఏ సుబ్బయ్య పాల్గొన్నారు.



# వ్యక్తిగత క్రమశిక్షణ యే ఉజ్వల భవిష్యత్తుకు ప్రధానమైన సోపానం

## - 2టౌన్ సి ఐ వి.గిరిబాబు

కావలి,
వ్యక్తిగత క్రమశిక్షణ కలిగి ఉండటం అనేది ఉజ్వల మయిన భవిష్యత్ కు మరియు జీవితం లో అత్యున్నత స్థానాలను పొందడానికి ఒక ప్రధానమయిన మార్గము అని కావలి 2 టౌన్ సి ఐ వి. గిరిబాబు తెలియజేసారు. స్థానిక =ఖా ఆఫీస్ ప్రాంగణం లో గల బాలికల సాంఘిక సంక్షేమ హాస్టల్ నందు, కావలి రెడ్ క్రాస్ వారితో కలసి సి ఐ గిరిబాబు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం లో జ× , బాలికల స్వీయ రక్షణ, సెల్ ఫోన్ అనర్ధాలు, గంజాయి, డ్రగ్స్ వల్ల అనర్ధాలు మరియు ట్రాఫిక్ రూల్స్ అవగాహన.. ఇలా వివిధ అంశాలు గురించి, సోదాహరణం గా, కూలంకషంగా విద్యార్థినులకు వివరించడం జరిగింది. 2టౌన్ సిబ్బంది సాయి మేడం, విద్యార్థినులకు గుడ్ టచ్ /బాడ్ టచ్ గురించి, కెరీర్ గైడెన్స్ మొదలగు అంశాలను గురించిఅవగాహనకల్పిం చారు. ౹ా4 అధికారి సత్యా నందం మాట్లాడుతూ =ఖా ఆధ్వర్యంలో కల్పించే చక్కని వసతులను అందిపుచ్చుకుని, చక్కగా చదివి మంచి భవిష్యత్ పొందాలని అకాంక్షించారు. రెడ్ క్రాస్ జతీవసవత్ఋశ్రీం కే. హరి, నారపరెడ్డి మాట్లాడుతూ,=ఖా ఆధ్వర్యంలో, కావలి రెడ్ క్రాస్ దీజ హాస్టల్ ను దత్తత తీసుకొని దాతల సహాయం తో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.ఇంకా ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ హాస్టల్ కమిటీ సభ్యులు, ఎస్. స్వర్ణ లత,బోరెడ్డి రజని, హాస్టల్ వార్డెన్ మాడమ్స్, డి. ప్రసూనా,టి. సునీత, ఓ. మంజులా, మరియు ట్యూషన్ టీచర్స్,హాస్టల్ సిబ్బంది, స్టూడెంట్స్ పాల్గొన్నారు.
రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో, ఎగ్జామ్స్ రాయబోతున్న



పదవతరగతి మరియు ఇంటర్మీడియట్ హాస్టల్ విద్యార్థినులకు జామెట్రీ బాక్సస్, స్కేల్స్, పెన్స్ మొదలగు స్టేషనరీ పంపిణీ చేయడం జరిగింది.

# దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

**జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్రరెడ్డి**

కావలి,ఫిబ్రవరి 24: ;
నెల్లూరు 'మేరా యువ భారత్' మై భారత్ మరియు ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల లో "యువ మండల్ వికాస్ అభియాన్" కార్యక్రమం మంగళవారం అత్యంత ఉత్సాహంగా జరిగింది.యువతలో సామాజిక స్పృహ పెంపొందించడం మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ యువత కేవలం చదువుకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.'మేరా యువ భారత్' వేదిక ద్వారా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. నెల్లూరు సెట్నెల్ సిఈఓ నాగేశ్వర రావు మాట్లాడుతూ యువతకు ఉన్న ఉపాధి అవకాశాలు మరియు ప్రభుత్వం కల్పిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు.నెల్లూరు సెట్నెల్ మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ యువజన సంఘాల బలోపేతానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు.శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రక్రియలలో యువత భాగస్వామ్యాన్ని కావాలని,అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణలో కూడా యువత భాగస్వామ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.
ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ చేవూరు చిన్న మాట్లాడుతూ సేవా దృక్పథంతో పనిచేసే యువతకు తమ సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో




మేరా యువ భారత్ ప్రతినిధులు,వివిధ యువజన సంఘాల సభ్యులు,స్వచ్ఛంద సేవకులు మరియు స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠాధిపతుల పట్టాభిషేకాన్ని జయప్రదం చేయండి.

**- రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘ ఉపాధ్యక్షులు**

**మల్లికార్జునా చారి పిలుపు**

ఎర్రగొండపాలెం టౌన్, అ :
ది 24/2/2026 న. మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం మండలవిశ్వబ్రాహ్మణ సంఘ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో. రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు మరియు, సీనియర్ టిడిపి బీసీ నాయకులు ముత్తలూరి మల్లికార్జున చారి పాల్గొని మాట్లాడుతూ, భవిష్యత్తు కాలజ్ఞాన రచన కర్త. శ్రీ శ్రీశ్రీ జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం. కడప జిల్లా. కంది మల్లయ్య పల్లె. ( బ్రహ్మంగారి మఠం )లో వేంచేసి ఉన్న. మఠానికి 8 వ తరం,12వ మఠాధిపతులుగా.శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారు. ఈనెల 26వ తేదీన 12 వ



మఠాధిపతిగా పట్టాభిషేకం మహోత్సవ కార్యక్రమం. జరుగుతుందని బ్రహ్మంగారి కాలజ్ఞానంల పొందుపరిచి ఉన్నారు. స్వామి వారువ్రాసిన కాలజ్ఞానంలో నివిషయాలు ఇప్పటికీ చాలా జరుగుతూ ఉన్నవి భవిష్యత్తులో జరుగుతాయి అనేదానికి ఇది నిదర్శనం. అలాంటి మహనీయుని మఠం. మఠాధిపతుల పట్టాభిషేక మహోత్సవానికి భక్తులెల్లరు పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని. పిలుపునిచ్చారు.హాజరైన భక్తులందరకి. అన్ని



సౌకర్యాలు ఏర్పాటు చేయడమైనది అని అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు తో పాటు మరియు దేశవ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పట్టాభిషేక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు

# అంగన్వాడీలను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు

**సిఐటియు జిల్లాకార్యదర్శి వెంకటేశ్వర్లు**

, ఫిబ్రవరి:-24
అంగన్వాడిలసమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంవహిస్తే రాబోయే కాలంలో రాష్ట్రప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని, సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. అంగన్వాడీలకు కనీసవేతనం 26వేలు పెంచాలని,హెల్పర్ల ప్రమోషన్ల విషయంలో రాజకీయ జోక్యం తగ్గించాలని, మే నెలలో వేసవి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ వర్కర్స్& హెల్పర్స్ యూనియన్
(సిఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉలవపాడు సిడిపిఓ కార్యాలయం వద్ద ప్రాజెక్టు పరిధిలోని హెల్పర్లు రిలేనిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుఏడు సంవత్సరముల నుండి పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచకుండా అంగన్వాడీలను ఇబ్బందులుపాలు చేస్తుందనివెంటనే అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయలేదని,మేము అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేస్తామని కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యేలు, మంత్రులు శిబిరం దగ్గరకు వచ్చి వాగ్దానంచేశారని, కానీ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన అంగన్వాడీలపట్ల చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలను సామరస్య పూర్వకంగా, పరిష్కారం చేయాలని, లేకుంటే పెద్దఎత్తున ఆందోళన చేపట్టి వేతనాలు సాధించుకుంటామని హెచ్చరించారు. ఈ దీక్షలలో సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జివిబి కుమార్ పాల్గొని మాట్లాడారు.సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కొట్టే.వెంకయ్య, ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షురాలు, చిరితోటి ఇందిరావతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం సుభాను ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి హెల్పర్స్ ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, బి.వరలక్ష్మి, కే.సుమ,అక్కిలగుంట మరియమ్మ,ఎం.డి రేష్మ,కే శోభారాణి,ఏం.సుశీల,జె. శ్రీవల్యా,వాయల.అంజమ్మ, బి.ప్రియాంక,బి.థెరిస్సా, మధులత,రజిని,జి.సంధ్య, కే అంజమ్మ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ అసెంబ్లీ క్రీడోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

కందుకూరు
విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో మంగళవారం నుంచి ప్రారంభమైన 'ఏపీ అసెంబ్లీ క్రీడా మహోత్సవాల'లో ఉత్సాహంగా పాల్గొన్నారు. నా సహచర ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేలతో కలిసి ఇక్కడ అందరం ఒకే కుటుంబంలా ఆడుకోవడం ఒక మంచి అనుభూతిని ఇస్తోందన్నారు.రాజకీయాల్లో ఎలాగూ నిరంతర పోరాటం ఉంటుంది, కానీ ఇక్కడ మేము ప్రజాప్రతినిధులం అన్న విషయం మరిచి.. కేవలం క్రీడాకారుల్లా పోటీపడుతున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు.



# కావలిలో భారీ చోరీ

కావలి ;
కావలి పట్టణం 3వ వార్డు పూనూరువారివీధిలో భారీ చోరీ జరిగింది. స్థానికంగా నివాసం ఉండే పేరూరి రమేశ్ కుటుంబ సభ్యులతో కలిసి పైఅంతస్థులో నిద్రపోయారు. కింది ఫ్లోర్లోకి ఆ రాత్రి దొంగలు ప్రవేశించారు. దొంగలు28 సవర్ల బంగారం, రూ.50 వేలు అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వన్ టౌన్ సీఐ ఫిరోజ్ ఇంటిని పరిశీలించి వివరాలు సేకరించారు.కేసు నమోదు చేసి బాధితలకు ధైర్యం చెప్పారు.



# క్వాయిర్ యూనిట్, సెంటెడ్ క్యాండిల్స్ లబ్ధిదారులకు అవగాహనా కార్యక్రమం.

కడియం
కడియం మండలం లోని భాస్కర్ నగర్ సంయుక్త క్వాయిర్ యూనిట్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ, క్వాయిర్ యూనిట్ కి శ్రీనిధి ద్వారా లబ్ది చేకూరేటట్లు కృషి చేస్తామని పిడిడిఆర్డిఎ బి నగేష్ అన్నారు. కడియం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం, క్వాయిర్ యూనిట్ మరియు సెంటెడ్ క్యాండిల్స్ తయారీలో శిక్షణ పొందిన లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడియం ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, పిడీడీఆర్డీఏ బి నగేష్, ఏపిడి సత్యం నాయుడు, ఎల్వైచ్ ఏపియం ఆదినారాయణ, ఏపియం మూర నాగ భూషణం, సిసి లు యుబిజి తిలక్, బి నాగేశ్వర రావు, కొండేటి ప్రసాద్, అల్లం గౌతమి తదితరులు పాల్గొని లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.




# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రాచగల్ల సుబ్బారావు

ఉలవపాడు తి, ఫిబ్రవరి:-24
మండల కేంద్రమైన ఉలవపాడు గ్రామపంచాయతీ కార్యాలయ నందు నెల్లూరు నారాయణ హాస్పిటల్ వారి ఉచిత కంటి వైద్య శిబిరమును ప్రారంభించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన ఉలవపాడులో నెల్లూరు నారాయణ హాస్పిటల్ వారు ఉలవపాడు గ్రామంలోనే కాకుండా నెల్లూరు ప్రకాశం జిల్లాలో అనేక గ్రామాలలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతోమంది పేదలకు ఉచిత వైద్య సేవలు అందించి ప్రాణదాతలుగా నిలుస్తున్నారని ఆయన కొనియాడారు. మన గ్రామంలో కూడా ప్రజలు అధిక సంఖ్యలో ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని గ్రామ ప్రజలను ఆయన కోరారు. ఈ సందర్భంగా
నారాయణ హాస్పిటల్ పిఆర్ఓ. ఎస్ రాఘవేంద్రరావు. మాట్లాడుతూ. ఉలవపాడు గ్రామపంచాయతీ కార్యాలయం నందు నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 100 మంది కి పైగా గ్రామ ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారని వారిలో సుమారు 20 మంది ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక అయ్యారు. వారిని బుధవారం రోజు ఉదయం ఉలవపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నెల్లూరు నారాయణ హాస్పిటల్ వారి బస్సులో నారాయణ హాస్పిటల్ కు తీసుకువెళ్లి వారికి అన్ని రకాల పరీక్షలు చేసి సుమారు 20 వేల రూపాయల ఖరీదు గల లెన్స్ ను వారికి అమర్చి ఉచితముగా ఆపరేషన్ చేసి వారికి ఉచిత భోజనం ఏర్పాటు చేసి ఉచిత కంటి అమర్చి వారిని మూడవ రోజు నెల్లూరు నారాయణ హాస్పిటల్ బస్ ద్వారా తిరిగి ఉలవపాడు గ్రామానికి చేర్చడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఉలవపాడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన నెల్లూరు నారాయణ హాస్పిటల్ వారి ఉచిత కంటి వైద్య శిబిరమును విజయవంతం అయ్యేందుకు సహకరించిన ఉలవపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు. మరియు గ్రామంలోని నాయకులకు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ మంచి అవకాశం.ఈ వైద్య శిబిరంలో పాల్గొనే వాళ్ళకి మాత్రమే.ఈ మంచి అవకాశాన్ని.ఉలవపాడు. మరియు పరిసర గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని తెలియపరుస్తున్నాము డాక్టర్ ని కలవటానికి వచ్చేటప్పుడు. మీ ఆధార్ కార్డ్. మీ మొబైల్ తీసుకుని రావలసినదిగా తెలియజేస్తున్నాము

